RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



13 మే 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ. 2.00 | సంపుటి:20 | సంచిక:295

# హైదరాబాద్‌కు

## అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది.

### నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతో పాటే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ సమగ్రమైన సమ్మిళితమైన అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "తెలంగాణ రైజింగ్" అనే ఆలోచనలో ఈ దార్శనికత ఇమిడి ఉందని అన్నారు.
నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళికలను ఈ వేదికగా వివరించారు. అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దడంలో, తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం ముందు చాటడానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని, హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని కోరారు.

"హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల హబ్ గా మారింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, AI -రెడీ డేటా సెంటర్లలో ప్రముఖంగా నిలుస్తోంది. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి గ్లోబల్ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించాయి.

హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది. ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీలకు ఈ నగరం ఆతిథ్యమిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ ఈవెంట్లు హైదరాబాద్‌లో నిర్వహిస్తాం.

తెలంగాణ అనేక కీలక రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం పోలీసింగ్ లో గానీ, చట్టాలను సరిగా అమలు చేయడంలోగానీ, ద్రవ్యోల్బణ నియంత్రణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పన, పన్నుల వసూళ్లలో తెలంగాణ అగ్రగామిగా ఉంది.

స్వయం సహాయ సంఘాల (SHGs) ద్వారా 66 లక్షల మందికి పైగా మహిళలకు సాధికారత కల్పిస్తూ, దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫండింగ్ మరియు మెంటరింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ అమలు చేస్తోంది.
రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా వేలాది యువతకు వ్యాపార, స్వయం ఉపాధి రంగాల్లో మద్దతు అందిస్తున్నాం. అలాగే, సమానత్వం దిశగా కీలక అడుగు వేసిన తెలంగాణ, ట్రాన్స్‌జెండర్ వాలంటీర్లను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ బృందంలో చేర్చిన మొదటి రాష్ట్రంగా నిలిచింది.
తెలంగాణలో మౌలిక సదుపాయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర పోర్టుకు అనుసంధానం చేయనున్నాం.
భారతదేశంలోనే అత్యంత శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణాన్ని చేపట్టాం. ఇందులో ప్రత్యేకంగా 'AI సిటీ' కూడా ఏర్పాటు చేస్తున్నాం.
యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం.
2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణ ? 3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, దాదాపు 1 లక్షకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించాం. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశాల ద్వారా పెట్టుబడుల ఆకర్షణలో భారతదేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది. దావోస్ సమావేశంలోనే ?1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు లభించాయి." అని వివరించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు, సోనాటా సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సమీర్ ధీర్ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో భేటీ అయ్యారు. పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ముఖ్యమంత్రి రాజ్‌భవన్‌లో గవర్నర్ ని కలిసి రాష్ట్రంలో పరిస్థితులను వివరించారు.

## ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు....



వార్తా 2 లో

## బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ని హెచ్చరించిన టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**సిఎం రేవంత్ పై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరు**
**బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ది రెడ్డి కులమా? ముదిరాజు కులమా?**
**బీజేపీ ప్రెసిడెంట్ పదవి దక్కలేదన్న అక్రోశంలో ఈటల నోటికొచ్చింది మాట్లాడుతున్నారు**
**రాజకీయ అనుభవం ఉండి కూడా సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడిన తీరు సరికాదు**
**తెలంగాణ దివాలా తీయడానికి కారణమైన కేసిఆర్ అలీబాబా చోరిస్ లో ఈటల ఒకరు**




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై టీపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈటల రాజేందర్ది రెడ్డి కులమా? ముదిరాజు కులమా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సోమవారం గాంధీ భవన్లో ఎంపీ అనిల్ కుమార్, కొమురయ్య, నిజాముద్దీన్, ఇందిరా శోభన్, భాస్కర్ యాదవ్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపిసిసి చీఫ్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రెసిడెంట్ పదవి దక్కలేదన్న అక్రోశంలో ఈటల మాట్లాడుతున్నారని.. ఎంతో రాజకీయ అనుభవం ఉండి సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం దారుణమన్నారు. ఈటల మాట్లాడిన తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని..ధనిక రాష్ట్రమైన తెలంగాణ దివాలా తీయడానికి కారణమైన కేసిఆర్ అలీబాబా చోరిస్ లో ఈటల ఒకరని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
హైడ్రా గురించి మాట్లాడే ఈటల దేవాదాయ శాఖ భూములను కబ్జా చేశారని కేసు ఉన్న విషయం మర్చిపోయారా? అని టీపిసిసి చీఫ్ నిలదీశారు.బిఆర్ఎస్ హయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల ఉండగానే రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని గుర్తు చేశారు.బీసీ బిడ్డవై కేసిఆర్ కి అడుగులకు మడుగులు వత్తి..చివరాఖరికి మోసపోయి గత్యంతరం లేని పరిస్థితుల్లో బీజేపీ లో చేరాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో చేతగాని, దద్దమ్మ మంత్రులుగా ఉన్నటువంటి ఈటల.. సీఎం రేవంత్ గురుంచి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.
కాంగ్రెస్ పార్టీ పడిపోతుందని విమర్శలు చేసే ఈటల వంటి నేతలను సూటిగా అడుగుతున్నా.. రైతు రుణ మాఫీ.. 60 వేల పైగా ఉద్యోగాలు.. మహిళలకి బస్సుల్లో ఉచిత ప్రయాణం..సన్న బియ్యం పంపిణీతో పాటు విద్య, వైద్యం..పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ప్రభుత్వం పై విష ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాద్యం ఉన్నప్పటికీ సంక్షోభాన్ని అధిగమించి కాంగ్రెస్ సంక్షేమ పాలన అందిస్తోందని అన్నారు.

## నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**6 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్ ల ఏర్పాటు**
**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**తిరుమలాయపాలెం మండలంలో పర్యటన**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**ఖమ్మం ప్రతినిధి మే 12 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు.



మిగతా 2లో

ప్రజాబలం

13 మే 2025 మంగళవారం

# అరుదైన గొప్ప సినిమా 'ఫూలే'

'పూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయయాత్రను అడ్డుకోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరం పర సాగుతున్న దశలో 'ఫూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహాదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని సినిమాను ఆసాంతం నిశ్శబ్దంగా చూసిన ప్రేక్షకులు ముగింపులో చప్పట్లు చరచడం చాలా అరుదు. అలాంటి అరుదైన స్పందనకు కారణం ఫూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది, అనంత్ మహదేవన్, ఆయన టీమ్. 'మహాత్మా ఫూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్ చేసిన రచన ఆధారంగా, ప్రహ్లాద్ కేశవ్ అత్రే దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించారు. 1955లో ఆ మరాఠీ చిత్రానికి రెండవ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో రజత పథకం లభించింది. తెలుగులో ఇప్పటిదాకా ఫూలేపై ఒక చిత్రం కూడా రాలేదు. చిత్రాల మాట అలా ఉంచి, ఫూలే రచనలు కూడా వందేళ్లు దాటాకే తెలుగు పాఠకులకు అందుబాటు లోకి వచ్చాయి. మరాఠీ సినిమా 'మహాత్మా ఫూలే కు' నేటి 'ఫూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతిరావుది ప్రధానపాత్ర. నేటి 'ఫూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహదేవన్ స్త్రీ విద్య పట్ల ఫూలే దంపతుల దృఢనిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతిరావు ఫూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడికాలు, కుడిచేయి చచ్చుబడ్డాయి. ఆదశ నుండి తాను చనిపోయే దాక సావిత్రి బాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1887లో సావిత్రిబాయి చనిపోయారు. ఆమె కవయిత్రి కూడా. భర్త ఆశయాలను ఆమె పాటలుగా రాయడమే గాదు. కళాకారుల బృందాలను నియమించి మహారాష్ట్ర అంతటా పాడించారు. 19వ శతాబ్దంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగుపెట్టడమే పాపంగా భావించే వారు ఆ రోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు ముస్లింల్లో కూడా ఉందని, మతపెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరిస్తున్నారని చూపెట్టడంలో దర్శకు డు మెలుకువ చూపాడు. ఫూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై ఫూలేకు పెద్ద నమ్మకం లేవు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు ఫూలే చేత చెప్పించారు. అయితే తన మొదటి పుస్తకం గులాంగిరి రాసేనాటికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడల పట్ల ఆయనకు అంత స్పష్టమైన అవగాహన ఉన్నట్లు అనిపించదు. విద్యారంగంలో చేపట్టాల్సిన మార్పుల పై హంటర్ కమిషన్‌కు తాను సమర్పించిన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోదు. ఆ సందర్భంగా ఫూలే బ్రిటిష్ పాలకులపై విమర్శలు కురిపిస్తాడు. వందేళు గా నెలకొన్న బ్రిటిష్ దాస్యం కంటే ఎన్నో వందల ఏళ్ల ముందు నుండి నెలకొన్న శూద్రుల దాస్యంపై తాను పోరాడుతున్నాని ఫూలే చెప్తారు. ఫూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. "గులాంగిరి" ముగింపులో ఫూలే ఈ ప్రశ్నను తానే లేవనెత్తుతారు. సర్వశక్తిమంతుడు, దయామయుడైన భగవంతుడు ఎందుకు ఇంత అసమానతలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించాడన్న ప్రశ్నకు, తాను ఇప్పుడు జవాబు చెప్పలేనంటూ ఫూలే పుస్తకం ముగించారు. అయితే దేవుడికి భక్తుడికి మధ్య బ్రాహ్మణుడు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రం లేవనెత్తారు.

ఫూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్లభాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయిభాషగా భావించాడు. సాధారణ జనం మాట్లాడుకునే భాషలోను అదే పద్ధతిలోనే రాయాలనీ చెప్పారు. తన పేరును రాసినప్పుడు 'జో' కు 'య' ఒత్తును తొలగించారు. సాధారణ ప్రజలు 'జో' కు 'య' ఒత్తు జోడించి పలుక లేరు. వారు జోతి అనే పిలుస్తారు. కనుక తన పేరు నుండి 'య' ఒత్తును తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో సింపుల్ గా 'జెఓటిఐ' అని రాసుకున్నారు. అలా చూస్తే తెలుగులో వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయనకంటే ముందే ఫూలే చేపట్టారు. పురోహితుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. కోర్టుకెక్కుతారు. హిందూ ధర్మ శాస్త్రాలకు భిన్నంగా జరిగే పెళ్లి పెళ్లే కాదని వాదిస్తారు. చివరికి అలాంటి పెళ్లిళ్ల వల్ల తమకు చేరాల్సిన డబ్బు చేరడం లేదని, సాంప్రదాయం ప్రకారం ఆ డబ్బునయినా ఇప్పించమని న్యాయస్థానాన్ని అడుగుతారు. ఫూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని "మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసు కున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తాడు. బ్రాహ్మణుల తరపు వాదనలు అపహాస్యంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులని అంటున్నారు. ఫూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు. దళితులు అన్న పదం షెడ్యూల్డ్ కులాల వారికి స్థిరపడక ముందు ఆధునిక భారతదేశంలో దళితులు అన్న పదంపై గందరగోళం ఉండేవి. అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు. అంబేద్కర్‌ను దళితుల నాయకుడిగా, ఫూలేను వెనుకబడిన కులాల నాయకుడిగా చూపెడ్తారు. అది వాస్తవ విరుద్ధ భావన. ఫూలే సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, ఇతర వెనుకబడిన వర్గాలు వేర్వేరు అన్న భావన ఆయన రచనల్లో, ఉద్యమంలో కనిపించదు. సినిమాలోనూ ఆ జాగ్రత్త తీసుకున్నారు. 'గులాంగిరి'లో ఫూలే భారతీయులను రెండే తరగతులుగా ప్రతిపాదిస్తారు. ఒకటి బ్రాహ్మణులు కాగా, రెండవ వారు క్షత్రియులని అంటారు. ఆర్యులైన బ్రాహ్మణులు, బయటి నుండి వచ్చిన వారు. బ్రాహ్మణులు కాని వారంతా క్షత్రియులు దేశ మూలవాసులు అని విశ్లేషిస్తారు. శవాలను పూడ్చడం దక్కన్ సంస్కృతి. తగలబెట్టడం ఆర్యుల ఆచారమని చెప్పారు. ఈ సినిమా గురించి సాధారణ ప్రేక్షకుడికి చెప్తే నటీనటులు ఎవరు? హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అని అడుగుతున్నారు. ఈ సినిమాలో గోవిందరావు ఫూలే పాత్రను మినహాయిస్తే పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. వందల కోట్లు హీరోకు పారితోషకంగా చెల్లిస్తే ఇక సినిమాకు మిగిలేదేముంది మట్టి తప్ప. బడా కార్పొరేట్ కంపెనీలు ఈ రోజుల్లో సినిమాలు నిర్మిస్తున్నాయి, ప్రదర్శిస్తున్నాయి. ఆ సినిమాలకు ఆశించిన లాభాలు రాకపోయినా ప్రజలను నిద్రపుచ్చడంలో, మతపర భావోద్వేగాలు రెచ్చగొట్ట డంలో మాత్రం అలాంటి సినిమాలు చాపకింద నీరులాంటి పాత్ర పోషిస్తున్నాయి. కార్పొరేట్లకు అంతకంటే కావాల్సింది ఏముంది. సినిమా ముగింపులో భారతీయులు భావోద్వేగాలకు ఎంతగా లోనవుతారో జోతిబా చేత చెప్పించారు. ఈ దేశంలో కులం, మతం పేరుతో జనాన్ని రెచ్చగొట్టడం చాలా సులభం, అ పనే ఇప్పుడు జరుగుతుంది. భవిష్యత్‌లోనూ జరుగుతుంది అంటూ జోతిబా చెప్పినప్పుడు కూడా థియేటర్‌లో కాసిన్ని చప్పట్లయినా వినిపించడం శుభసూచకం, ఆశావాహం.

# ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు....

## నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ...
## ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం....
## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క



**ప్రజాబలం ప్రతినిధి తేదీ. 12-5-2025. ములుగు జిల్లా మంగపేట మండలం** రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు.

సోమవారం మంగపేట మండలం శనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు.

అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు.

గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు.

ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చోరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు.

వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారుఅనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ ఏడిఏ సరిత తిరుమలాయపాలెం ఎంపిడివో ఎస్ కె. సిలార్ సాహెబ్ ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్ ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదుల పై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలి

## లా ఆఫీసర్ చంద్రావతి, ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 12:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (60) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టరు మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమాలకు చెక్

మహబూబ్ నగర్, మే 12, ఇసుక అక్రమ తవ్వకాలు, ఇసుక రవాణాతో పాటు విక్రయాల్లో జరిగే అక్రమా లకు అడ్డుకట్ట వేసేందుకు టీజీఎండీసీ ముందుకెళ్లుతోంది. వేబిల్లులు లేకుండా ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్‌తో ఇసుకను తరలించకుండా నిరంతరం నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించ డంతో..టీజీఎండీసీ ప్రక్రియను వేగవం తం చేసింది.అందులో భాగంగానే ఇసుకను తరలించే వాహనాలకు జీపీఎస్ విధానాన్ని పకడ్బందీగా అమలుచేస్తోం ది. దీంతోపాటు ఇసుక రీచ్‌ల వద్ద లారీ ల్లో అధిక లోడ్ వేయకుండా నియంత్ర ణ చర్యలు చేపట్టింది. గతంలో మాదిరి గా వాహనంలో ఇసుక లోడు చేయగా, అదనంగా రెండు, మూడు బకెట్లను లారీల్లో వేసుకుని..ఆ ఇసుకను బయట అధికధరకు విక్రయించేవారు.ఒక్కో లారీకి రెండు, మూడు బకెట్ల ఇసుక అదనంగా వేయడమంటే..రోజుకు వందల లారీలు ఇలా అదనంగా వేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లేది. ఇప్పుడు అలాంటి చర్యలు జరగకుండా రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, రవాణా శాఖ అధికారులతో కలిసి టీజీఎండీసీ ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో, ఇసుక ధరలు వినియోగదారులకు అందుబాటులోకి రావడ మే కాకుండా.. సర్కార్ ఖజానాకు అదనంగా ఆదాయం సమకూరుతోందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలతో టీజీఎండీసీ నిఘాపెంచి..ఇసుక విక్రయాలను చేపడుతోంది. ఇసుక బజార్ల వద్దకు ఇసుకను తీసుకొచ్చే వాహనాలకు జీపీఎస్ యంత్రాలను అమర్చి వాటిని నిరంతరం ట్రాక్ చేయడంతో పాటు ఆ వాహనాల్లో ఎంత ఇసుక ఉంది.. ఇసుక బజారుకు వచ్చేసరికి తగ్గిందా..? పెరిగిందా..? అన్న విషయాలను ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో నమోదు చేసుకుంటున్నారు.అందుకు టీజీఎండీసీ అదనపు సిబ్బందిని కూడా నియమించింది. అంతేకాకుండా చెక్‌పోస్టుల్లోనూ తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఓవర్‌లోడ్, వేబిల్లులు లేకుండా చేసే ఇసుక దందాకు దాదాపుగా అడ్డుకట్ట పడింది. గతంలో ఇసుక డీడీల కొనుగోలు కోసం పోటీపడి..అధిక ధరలకు కొనుగోలు చేసేవారు.ఇసుక బజార్‌లు సమృద్ధిగా ఇసుక అందుబాటులో వస్తోంది. దీంతో రీచ్‌లు, ఇసుక బజార్ల నుంచి ఇసుకను కొనుగోలు చేయడానికి బిల్డర్లు, రియల్టర్లు, ప్రజలు, లారీడ్రైవర్లు ముందుకు వస్తున్నారు. దీంతో ఇసుక బజారులో సన్న ఇసుక టన్నుకు రూ.1,800 దొడ్డు ఇసుకకు రూ.1,600లకు టీజీఎండీసీ విక్రయిస్తోంది. ఇంటి వద్దకే ఇసుక విక్రయిస్తామని చెప్పిన విధంగానే టీజీఎండీసీ అందుకు సంబంధించిన చర్యలు చేపట్టడంతో 24రీచ్‌ల నుంచి ప్రజలు ఇసుకను కొనుగోలు చేయడానికి టీజీఎండీసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇసుక బజార్‌లు, ఇసుక రీచ్‌ల నుంచి డైరెక్ట్‌గా ఇసుక విక్రయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ పద్ధతులను టీజీఎండీసీ అవలంబిస్తోంది.

# భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్య తీసుకుంది,:ఎయిర్ మార్షల్ ఎకె భారతి




న్యూఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్'పై 24 గంటల్లోపు జరిగిన రెండవ ప్రెస్ బ్రీఫింగ్‌లో, ఎయిర్ మార్షల్ ఎకె భారతి మాట్లాడుతూ, భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్య తీసుకుంది, కానీ పాకిస్తాన్ తరువాతి దానికి మద్దతు ఇచ్చింది, కాబట్టి భారత సాయుధ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి.

"మా పోరాటం ఉగ్రవాదం మరియు దాని మద్దతు మౌలిక సదుపాయాలపై పాకిస్తాన్ సైన్యం కాదు అని మేము పునరుద్ఘాటిస్తున్నాము. కానీ పాకిస్తాన్ ఉగ్రవాదులను రక్షించడానికి ఎంచుకుంది, కాబట్టి మేము ప్రతీకారం తీర్చుకున్నాము. మా పోరాటం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కాబట్టి, మే 7న మేము ఉగ్రవాద శిబిరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాము" అని అన్నారు.

పాకిస్తాన్‌కు జరిగిన నష్టాలకు ఆయన కారణమని కూడా ఆయన ఆరోపించారు. "మా చర్య తప్పనిసరి. పాకిస్తాన్‌కు జరిగిన నష్టాలు వారి వల్లనే. మా వైపు, వారి దాడికి తక్కువ ప్రభావం మాత్రమే ఉంది. మా వైమానిక రక్షణ వ్యవస్థ గోడలా నిలిచింది మరియు శత్రువు దానిని చొచ్చుకుపోవడం దాదాపు అసాధ్యం. మాకు గాలిని కాపాడే సమగ్ర బహుళ-పొరల వాయు రక్షణ వ్యవస్థ ఉంది. మా వైమానిక దళం సైనిక మరియు పౌర మౌలిక సదుపాయాలను రక్షించింది. పాకిస్తాన్ ఉపయోగించే అనేక డ్రోన్లు మరియు మానవరహిత వాహనాలను మా స్వదేశీ వ్యవస్థ నాశనం చేసింది," అని అన్నారు.

"భారతదేశం భవిష్యత్తులో ఏదైనా మిషన్లను చేపట్టడానికి సిద్ధంగా ఉంటుంది" అని ఆయన అన్నారు.

అత్యాధునిక సైనిక ఆయుధాల సేకరణలో ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్వదేశీ వైమానిక రక్షణ వ్యవస్థ పనితీరు అద్భుతంగా ఉంది మరియు పాతవి కాల పరీక్షలో నిలిచాయి, "మా స్వదేశీ ఆకాశ్ వ్యవస్థ అద్భుతమైన పనితీరును చూపించింది" అని ఆయన అన్నారు.

నాశనం చేయబడిన నూర్ ఖాన్ వైమానిక స్థావరం, క్షిపణులు మరియు డ్రోన్‌ల యొక్క అనేక ఛాయాచిత్రాలు మరియు వీడియోలను భారతి పంచుకున్నారు, భారత వైమానిక రక్షణ వ్యవస్థ అతి తక్కువ నష్టాన్ని చవిచూసిందని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ ( డి జి ఎం ఓ) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, గత కొన్ని సంవత్సరాలుగా ఉగ్రవాద కార్యకలాపాల స్వభావం మారిపోయిందని, పహల్గామ్ శవపేటికలో చివరి గోరు అని అన్నారు. ఏప్రిల్‌లో పహల్గామ్ దాడి మరియు 2024లో శివ్ ఖోరి కొత్త ఉగ్రవాద వ్యూహాలకు ఉదాహరణలు అని ఆయన అన్నారు. "పాకిస్తాన్ దాడి చేస్తుందని మాకు తెలుసు మరియు మా బహుళ-పొర వైమానిక రక్షణ వ్యవస్థతో మేము సిద్ధమయ్యాము" అని ఘాయ్ అన్నారు, త్రివిధ దళాలలో పూర్తి సినర్జీ ఉందని అన్నారు. ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించినందుకు సరిహద్దు భద్రతా దళం ( బి ఎస్ ఎఫ్) ను ఆయన ప్రశంసించారు. "వారు కూడా ఆపరేషన్‌లో పాల్గొన్నారు మరియు వారి కౌంటర్ అలర్ట్ సిస్టమ్‌తో మాకు సహాయం చేసారు" అని ఘాయ్ అన్నారు. భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ పదవీ విరమణ ప్రకటనను ప్రస్తావించడం ద్వారా క్రికెట్ మరియు సైనిక కార్యకలాపాల మధ్య సమాంతరాన్ని కూడా ఆయన చూపించారు. నేవీ నిశితంగా గమనిస్తోందని వైస్ అడ్మిరల్ ఏ ఎన్ ప్రమోద్ అన్నారు. బెదిరింపులను తటస్థీకరించడానికి బహుళ సెన్సార్లు మరియు ఇన్‌పుట్‌లను ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.

ఇంతలో, భారతదేశం మరియు పాకిస్తాన్ యొక్క డి జి ఎం ఓ లు ఈ సాయంత్రం చర్చలు జరపనున్నారు. మే 10న జరిగిన ఆపరేషన్ల నిలిపివేత ఒప్పందంపై చర్చలు జరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఒప్పందం జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్తాన్ నిబంధనలను ఉల్లంఘించిందని భారతదేశం ఆరోపించింది, జమ్మూ కాశ్మీర్ మరియు గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలలో పాకిస్తాన్ డ్రోన్‌లను గుర్తించి అడ్డగించారని అన్నారు. ముందు రోజు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఈ ఏ ఎం యస్ జైశంకర్, ఎన్ ఎస్ ఏ అజిత్ దోవల్, సి డి ఎస్ మరియు మూడు సర్వీసుల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

'ఆపరేషన్ సిందూర్' గురించి తెలియజేయడానికి , డి జి ఎం ఓ వైమానిక దళాలు మరియు నేవీ యొక్క డి జి ఎస్ ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా మే 7న ప్రారంభించిన ఆపరేషన్‌లో యూసుఫ్ అజార్, అబ్దుల్ మాలిక్ రౌఫ్ మరియు ముదాసిర్ అహ్మద్ వంటి అధిక విలువ లక్ష్యాలను హతమార్చినట్లు డి జి ఎం ఓ తెలిపారు. ఈ దాడిలో 26 మంది పౌరులు, ఎక్కువగా ఉగ్రవాదులు మరణించారు.

# మంగళకరమైన మాసం వైశాఖం

సంవత్సరంలో రెండవ మాసమైన వైశాఖానికి ప్రత్యేకత ఉంది. వైశాఖ మాస ప్రాతఃకాల స్నానాచరణకాక, ఈ మాసంలో ఎన్నో జయంతులు జరపడం సనాతన సాంప్రదాయంగా వస్తున్నది. వైశాఖ శుద్ధ తదియ బలరామ జయంతి, పంచమి శంకర భగవత్పాదుల జయంతి, షష్టి రామానుజా చార్యుల జయంతి, ద్వాదశి పరశురామ జయంతి, చతుర్దశి నరసింహ జయంతి, వైశాఖ పూర్ణిమ బుద్ధ జయంతి, శరభ జయంతి, కూర్మ జయంతి, వైశాఖ బహుళ విదియ నాడు నారద జయంతిలు జరుపు కోవడం జరుగుతున్నది. వైశాఖ శుద్ధ పాడ్యమి మొదలుకుని నెల రోజుల పాటు ప్రాత:కాల స్నానం, నెల రోజుల పాటు రావి చెట్టుకు నీరు పోసి ప్రదక్షిణలు ఆచరించడం పరిపాటి. శుక్ల పక్ష తృతీయ అక్ష తదియగా సుపరిచితమైనది. ఆరోజే సింహాచలపతికి చందనో త్సవం నిర్వహిస్తారు. విష్ణుపూజ, త్రిలోచన గౌరీ పూజలు తృతీయ నాడే చేయడాన్ని పురుషార్థ చింతా మణి వివరిసున్నది. అక్ష తృతీయ నాడే నూట తొంభై ఆరు వేల మానవ సంవత్సరాల త్రేతాయుగ ప్రారంభ దినమని అమాదేర్ జ్యోతిష గ్రంథం తెలుపు తున్నది. గంగానది జహ్నుముని చెవినుండి సప్తమి నాడు పుట్టినట్లు చతుర్వర్గ చింతామణి కథనం. శుద్ధ ఏకాదశి మోహిన్యేకాదశిగా, బహుళ ఏకాదశి అపర ఏకాదశి గా చెప్ప బడింది. బహుళ చతుర్దశి శివపూజ, సావిత్రీ వ్రతాచారణ గావిస్తారు. ఈ మాసంలోనే నరసింహ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే అక్ష తృతీయ నాడు ఆంధ్ర కర్షకులు తాటి చెట్టును కేతనంపై నిలుపు కుని, ప్రధాన సాధనమైన నాగలిని ఆయుధంగా కలిగినన బలరాముని జయంతి రోజున తమ పొలాలలో, గృహస్థులు తమ ఇళ్ళలోని పెరళ్ళలో కూర పాదులు పాతడాన్ని ఆచరిస్తారు. అవి యథా కాలాన మెలకెత్తి, భరణి, కృతిక కార్తెలలో ఎండలను తట్టుకుంటూ నెమ్మదిగా ఎదుగుతూ ముంగిళ్ళు చల్ల బడడంతో ఏపుగా ఎదిగి ఆకర్షణీయంగా కాస్తాయి. కార్తీక మాఘమాసాల తర్వాత అంతటి మహాత్యాన్ని కలిగి ఉన్న పుణ్యప్రద మాసం వైశాఖం. పూర్ణిమ తిథినాడు విశాఖ నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసం అనే పేరు ఏర్పడింది. ఆధ్యాత్మికత, పవిత్రత, దైవశక్తి ఉన్న నెలల్లో వైశాఖ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. వసంత ఋతువులో రెండవ మాసం వైశాఖ మాసం. 'మాధవ' మాసమని పిలువబడే వైశాఖ మాసం లక్ష్మీ నారాయణుల ఆరాధనకు చాలా ప్రసిద్ధమైనది. శ్రీ కృష్ణుడు అక్షయ తృతీయ ప్రాముఖ్యత గురించి ధర్మరాజుకు జ్ఞానోదయం చేసినట్లు పౌరాణికులు చెపుతారు. వైశాఖంలో రకరకాల వ్రతాలు ఆచరిస్తారు. వైశాఖ మాసంలో సూర్యుడు మేష సంక్రమణంలో ఉండగా ప్రాత: స్నానం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. వైశాఖ మాసం దాన ధర్మాలకు ఎంతో పుణ్య ప్రదమైన మాసంగా పురాణాలలో చెప్పబడింది. మహా విష్ణువు కు ప్రీతి కరమైన ఈ వైశాఖ మాసంలో తులసి దళాలతో శ్రీ మహావిష్ణువు ను లక్ష్మీ దేవితో కలిపి పూజించిన ముక్తి దాయకం. అలాగే శివునకు ఈ మాసమంతా అభిషేకం చేస్తే అది ఆధ్యాత్మిక ఆది భౌతిక ఆదిదైవిక ఇబ్బందులను తొలగించి మనశ్శాంతినిస్తుంది. ఈ మాసంలో ఏక భుక్తం, నక్తం ఉత్తమంగా చెప్పబడింది. వైశాఖ మాసం అందరు దేవతలకు పూజనీయమైనది, యజ్ఞ యాగాదులకు, తపస్సులకు, పూజాదికాలకు, దాన ధర్మాలకు అత్యధిక ఫలమిచ్చి శాంతినిచ్చి కోరికలను తీరుస్తుంది. వైశాఖంలో ఉదకుంభ దానము...నీటితో కూడిన పాత్ర లేదా కుండ దానం చేయడం, దాహం తీర్చగల చలివేంద్రములు ఏర్పాటు చేసి మంచినీరు అందించడం పుణ్యప్రదం.

# మలేరియా పట్ల అవగాహన ఏదీ?

ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం అత్యవసరం. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. సర్ రోనాల్డ్ రాస్ (13 మే, 1857- 16 సెప్టెంబర్, 1932) బ్రిటిష్ వైద్యుడు, శాస్త్రవేత్త. ఆయనకు మలేరియా పారసైట్ జీవిత చక్రానికి చెందిన పరిశోధనకు 1902లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేసింది. భారతీయ వైద్యసేవలో 1881లో ప్రవేశించి 25 సంవత్సరాలు పని చేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు. 1895 మార్చి 20న ఆయన లండన్ నుండి బయలుదేరి, ఏప్రిల్ 24న సికింద్రాబాదు చేరాడు. కస్టమ్ ఆఫీసులో తన సామాను క్లియర్ కావడానికి ముందే, అతను నేరుగా బొంబాయి సివిల్ హాస్పిటల్ కి వెళ్లి, మలేరియా రోగుల కోసం వెతుకు తూ రక్త నమూనాలు సేకరించడం ప్రారంభించాడు. రాస్ మే 1895 లో దోమల కడుపు లోపల మలేరియా పరాన్నజీవి ప్రారంభ దశలను గమనించి నప్పుడు తన పరిశోధ నలో మొదటి ముఖ్యమైన అడుగు వేశాడు. 1896 జూన్‌లో ఆయనను సికింద్రాబాద్‌కు బదిలీ చేశారు. రెండు సంవత్సరాల పరిశోధన వైఫల్యం తరువాత, జూలై 1897 లో అతను సేకరించిన లార్వా నుండి 20 వయోజన "గోధుమ" దోమలను సంవర్ధనం చేయ గలిగాడు. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. రొనాల్డ్ రాస్ భారతదేశం లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరాలో జన్మించాడు. ప్రస్తుతం "మినిస్టర్స్ రోడ్"గా పిలిచే రహదారిని 2000 సంవత్సరం వరకు "సర్ రోనాల్డ్ రాస్ రోడ్" అనేవారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుం ది. పరాన్నజీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయం లో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తు న్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుష లలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి. అందులో ... ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మో డియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్నజీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘ శ్వాస, రక్తలేమి చిహ్నాలు మరియు స్పృహ కోల్పోవడం జరుగుతుంది.చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతు లు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించ వచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కో పిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు.1946నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) కింద మలేరియా జీవులను చూడ గలుగుతారు. మలేరియా బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే.. వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించడం మేలు. దోమలు ఉండకుండా చూసుకోవాలి. ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతి రోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడం వల్ల దోమలు రాకుండా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకో వడం, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం. తద్వారా రోగ నిరోధక వ్యవస్థ బలోపేతమై, రోగాల బారిన పడకుండా ఉంటాం. వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి. అధిక ప్రొటీన్లు ఉన్న పాలు పెరుగు, మజ్జిగ మలేరియా వ్యాధి ఉన్న వారు కణజాలాన్ని అధికంగా కోల్పోవడం వలన మలేరియా ఉన్నవారు తమ ఆహార ప్రణాళిక లో ప్రొటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రొటీన్ మరియు అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహద పడతాయి. అధిక ప్రొటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్స్ మరియు నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వ సామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరి నీరు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్ సి సమృద్ధిగా కలిగిన బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్లయిన నారింజ, బత్తాయి, ద్రాక్ష, అనాసపనస, నిమ్మ మొదలైన ఆహార పదార్థాలతో పాటు బి- కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?

పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృధా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం. అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్లు పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి. తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు. ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి. మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు.

పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి. పసితనం నుండి పుస్తకాలు చదవడం అలవాటు చేయాలి. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల కోసం వారి సొంత లైబ్రరీ ఏర్పాటు చేసుకొనేలా సహాయపడాలి. భారతీయ సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలి.

# రాజకీయాలకు గల్లా ఫ్యామిలీ దూరమేనా

గుంటూరు, మే 12, ఆంధ్రప్రదేశ్ లో గల్లా కుటుంబం రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ఇక ఆ కుటుంబం నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యే వారు కూడా కనిపించడం లేదు. గల్లా అరుణ కుమారి వృద్ధాప్యంతో ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇక ఆమె కుమారుడు గల్లా జయదేవ్ కూడా గతంలో గుంటూరు ఎంపీగా రెండు సార్లు గెలిచి తర్వాత 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాలకు కొంతకాలం విరామం ఇస్తున్నట్లు ప్రకటించారు. 2024 జరిగిన ఎన్నికల్లోనూ కూటమికి వీచిన బలమైన గాలిలో గల్లా జయదేవ్ ఖచ్చితంగా విజయం సాధించే వారు. మరోసారి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యేవారు. అంతా బాగుంటే కేంద్ర మంత్రిగా కూడా అయ్యేవారు. కానీ తనంతట తానే తప్పుకోవడంతో ఆయన స్థానంలో గుంటూరు ఎంపీగా పోటీ చేసి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రమంత్రి అయ్యారు. 2024 ఎన్నికలకు ముందు గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పారు. అయితే కొద్దికాలమేనని, తాను మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ఆయన తెలిపారు. వ్యాపారాలను గాడినపెట్టేందుకు వాటిని విస్తరించేందుకే గల్లా జయదేవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రాజకీయాల్లో ఉండి వ్యాపారాలు చూసుకోవడం కష్టమని భావించి ఆయన వ్యాపారాలకే ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయాల్లోకి ఎప్పుడైనా మళ్లీ ఎంట్రీ ఇవ్వవచ్చని, వ్యాపారాలు ఒకసారి దెబ్బతింటే అన్ని రకాలుగా కోలుకోలేకుండా పోతామని ఆయన అంచనా వేసి ఈనిర్ణయం తీసుకున్నారు. ఆయన నిర్ణయంలో వాస్తవాలు చాలా ఉన్నాయనే అనుకోవాలి. కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా ఆయన పోటీచేయడానికి ఎక్కడా ఖాళీలేదు. గుంటూరు నియోజకవర్గానికి టీడీపీ నేతగా పెమ్మసాని చంద్రశేఖర్ వచ్చారు. ఆయన కూడా వ్యాపారవేత్త. ఎంపీలలోనే అత్యంత సంపన్నుడు కూడా. గుంటూరు జిల్లాకు స్థానికుడు. ఆర్థికంగా బలవంతుడు. ఇక గుంటూరు నియోజకవర్గం మాత్రం గల్లా జయదేవ్ చేతుల్లోకి మళ్లీ రాదన్నది కూడా అంతే వాస్తవం. పెమ్మసానిని కాదని గల్లా జయదేవ్ కు భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇచ్చే అవకాశం అస్సలు ఉండదు. అందుకే ఇక గుంటూరు నియోజకవర్గం గల్లా రాజకీయ డైరీ నుంచి కొట్టి వేయక తప్పదని ఆయనకు అర్థమయింది. అందుకే రాజకీయాలకు దూరంగా ఉన్నారు. పరిస్థితుల్లో గల్లా జయదేవ్ కు 2029 ఎన్నికల్లో ఏ నియోజకవర్గం ఖాళీ లేదు. కూటమి పార్టీలు మళ్లీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండటంతో అన్ని ప్రధానమైన పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీలకు చెందిన నేతలున్నారు. ఇక శాసనసభకు పోటీ చేసే ఆలోచన లేదు. వారి కుటుంబానికి అడ్డాగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో కూడా ఇప్పుడు పులవర్తి నాని ఉన్నారు. పైగా శాసనసభకు పోటీ చేసే ఆలోచనలో గల్లా జయదేవ్ లేరు. ఇక ఏదైనా ఛాన్స్ ఉంటే రాజ్యసభకు మాత్రమే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. సామాజికవర్గం పరంగా చూసినా ఇప్పట్లో ఆఅవకాశం లేదన్నది కూడా అంతే నిజం. అందుకే గల్లా కుటుంబానికి రాజకీయానికి దాదాపుగా దూరమయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

# ఏపీ నుంచి అబుదాబికి...

విజయవాడ, మే 12: ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు ప్రత్యేక విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పౌర, విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. వీటిలో ఓ అంతర్జాతీయ సర్వీస్ కూడా ఉంది. విశాఖపట్నం - అబుదాబి మధ్య ఈ సర్వీస్ ప్రారంభమవుతుంది. జూన్ 13 నుంచి ఈ సర్వీస్ ప్రారంభం అవుతుంది. విశాఖపట్నం నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అబుదాబి ఎయిర్ పోర్టుకు ఈ సర్వీస్ ఉంటుంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ నడిపే అంతర్జాతీయ సర్వీసు ఇది. ఈ విమానం వారంలో నాలుగు రోజులు నడుస్తుంది. ఈ సర్వీసు విశాఖపట్నాన్ని అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంతో అనుసంధానిస్తుంది, వ్యాపారం పర్యాటకాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంది. విశాఖపట్నం - భువనేశ్వర్ మధ్య మరో ఇండిగో సర్వీస్ ప్రారంభం కానుంది. జూన్ పన్నెండు నుంచి ఈ సర్వీస్ ప్రారంభిస్తారు. విశాఖపట్నం నుండి ఒడిశాలోని భువనేశ్వర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ కొత్త సర్వీసు రెండు తూర్పు భారత నగరాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది, విద్య, వ్యాపారం,పర్యాటకానికి ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు. విజయవాడ ఎయిర్ పోర్టు నుండి ఓ కొత్త సర్వీస్ ప్రారంభం కానుంది. జూన్ 2 విజయవాడ నుండి బెంగళూరుకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నడిపే కొత్త సర్వీసు ప్రారంభమవుతుంది. ఈ సర్వీసు ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశ ఐటీ హబ్‌తో అనుసంధానిస్తుంది, వ్యాపార ప్రయాణికులకు , విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది. విశాఖ-విజయవాడ మధ్య సర్వీసులు పెద్దగా లేవని మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కారణమంగా విజయవాడ - విశాఖపట్నం మధ్య జూన్ 1 నుంచి ఓ సర్వీస్ ను ప్రారంభిస్తున్నారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ నడిపే ఉదయం విమాన సర్వీసు, విజయవాడ నుండి 7:15 ఒంకి బయలుదేరి 8:25 ఒంకి విశాఖపట్నంలో ల్యాండ్ అవుతుంది. తిరిగి విశాఖపట్నం నుండి 8:45 ఒంకి బయలుదేరి 9:50 ఒంకి విజయవాడ చేరుకుంటుంది. ఈ సర్వీసు రాష్ట్రంలోని రెండు కీలక నగరాల మధ్య వేగవంతమైన రవాణాను సులభతరం చేస్తుంది

# కేశినేని యూ టర్న్...

విజయవాడ, మే 12 బెజవాడ పాలిటిక్స్ మళ్లీ హీటెక్కుతున్నాయి. మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి యాక్టివ్ అవుతున్నారు. రాజకీయంగా ఆయన త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. తిరిగి వైసీపీలో యాక్టివ్ అవ్వాలని ఆయన యోచిస్తున్నారని సమాచారం. విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నానిని పార్టీ నాయకత్వం పక్కన పెట్టింది. ఆయన సోదరుడు కేశినేని చిన్నిని పార్టీలోకి తీసుకు వచ్చి మంచి స్థానం ఇచ్చింది. అయితే ఆగ్రహించిన కేశేనేని నాని టీడీపీని వీడి వైసీపీలోకి వెళ్లిపోయారు 2024 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేశినేని నాని సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే ఆయన తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. తనకు విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే తిరిగి వైసీపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. పదేళ్ల పాటు అనుభవించిన దర్పం, రాజకీయానికి దూరం కావడం ఇష్టం లేని నాని తిరిగి ఫ్యాన్ వైపు చూస్తారంటున్నారుకేశినేని నాని తొలుత బీజేపీ చేరాలనుకున్నా కూటమిలో టీడీపీతో కలసి ఉండటంతో తనకు బెజవాడ టిక్కెట్ దొరకదని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బీజేపీ వైపు కాకుండా తిరిగి వైసీపీలోనే యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. మంచి సమయం చూసుకుని ఆయన తిరిగి వైసీపీలో యాక్టివ్ అవుతారని బెజవాడలో టాక్ బలంగా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం పై ఏడాది పాలనలో ఏర్పడిన అసంతృప్తి ఈసారి తన గెలుపునకు ఖచ్చితంగా కారణమవుతుందని భావిస్తున్నారు. తనను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేయాలంటే రాజకీయాలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారని, అందుకే త్వరలోనే కేశినేని భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడే అవకాశముందని తెలిసింది. అందుకే ట్రయల్ లో భాగంగా తన సోదరుడు, ప్రస్తుత విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై రోజూ ఆరోపణలు చేస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ రోజుకొక పోస్టు పెడుతున్నారు. విశాఖలో అర్సా సంస్థలకు భూముల కేటాయింపు నుంచి విమర్శలు మొదలుపెట్టిన కేశినేని నాని తాజాగా మద్యం కుంభకోణంలో కూడా చిన్ని ప్రమేయం ఉందన్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇదంతా తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్ అంటూ టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. అయినా వెనక్కు తగ్గని కేశినేని నాని విజయవాడ ఎంపీపైన, తన సోదరుడినే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండటంతో బెజవాడ ఎంపీగా పోటీ చేయడానికేనని విశ్లేషకులు కూడా అంటున్నారు. మరి ఎప్పుడు ప్రకటన వస్తుందన్నది చూడాలి. ఈ నేపథ్యంలోనే బెజవాడ పాలిటిక్స్ హీటెక్కాయి.

## కరెంట్ షాక్ తప్పదా

ఒంగోలు, మే 12, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చే నెలతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది కావస్తుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. అనేక హామీలు పెండింగ్ లో ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగానే అమలు చేయలేకపోతున్నామని చంద్రబాబు ప్రజలకు చెప్పడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. ప్రజలు కూడా గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడాలంటే ఇచ్చిన హామీల కోసం మరికొంత కాలం వెయిట్ చేయాల్సి ఉంటుందని మానసికంగా సిద్ధమయ్యారు. చంద్రబాబు ప్రజలకు పదే పదే చెబుతూ వారిని హామీల విషయంలో పెద్దగా వ్యతిరేకత రాకుండా చూసుకోగలిగారు. ఒకే ఒక విషయంలో మాత్రం చంద్రబాబు చేయి దాటి పోయిందనే చెప్పాలి. అదే విద్యుత్తు బిల్లులు. ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు బిల్లులు భారీగా వస్తున్నాయి. గతంలో రెండు వందల రూపాయలు వచ్చిన బిల్లు నేడు ఎనిమిది వందల రూపాయలకు చేరుకోవడంతో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకూ విద్యుత్తు బిల్లుల విషయంలో మాత్రం అసంతృప్తిగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే ట్రూ అప్ ఛార్జీలను విధించాల్సి వచ్చిందని ప్రభుత్వం పదే పదే చెబుతున్నప్పటకీ ప్రజల చెవుల్లోకి ఎక్కడం లేదు. ప్రతి నెలా విద్యుత్తు బిల్లులు అధిక మొత్తంలో చెల్లించాల్సి రావడంతో కూటమి ప్రభుత్వం పై కొందరు బహిరంగంగానే నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. కేవలం ట్రూ అప్ ఛార్జీలు మాత్రమే కాదు అనేక ఛార్జీలు వేయడంతో తాము వినియోగించిన విద్యుత్తు కొంతఅయినా ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుందని భావిస్తున్నారు. ఇటీవల ఒక సర్వే సంస్థ గ్రామీణ, అర్బన్ ఏరియాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు విద్యుత్తు సమస్యలపైనే ఎక్కువగా ప్రభుత్వ వ్యతిరేక కామెంట్స్ చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇక చిరు వ్యాపారులు కూడా తమకు వచ్చే రోజు వారి ఆదాయం కంటే నెలవారీ వచ్చే విద్యుత్తు బిల్లులే అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జీలను పెంచబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని అమలు చేయడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంటే కూటమి ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీల విషయంలో మేలుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు మాత్రం బాగానే అందుతున్నాయి.

## ఎండలకు అల్లాడిపోతున్న రామభక్తులు

భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం దక్షిణ అయోధ్యగా బాసిల్లుతోంది. వేసవి సెలవులు నేపథ్యంలో రాములవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తున్నారు. మే నెల ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటంతో రామయ్య దర్శనానికి వచ్చిన భక్తుల పాదాలు మాత్రం నిప్పుల్లో నడుస్తున్నట్లు మారిన పరిస్థితులు నిశ్శబ్ద ఆవేదనగా మారాయి. దేవస్థానం పరిధిలో ప్రధాన మార్గాలలో కార్పెట్లు కేవలం పడమర మెట్ల నుండి అన్నదాన సత్రం వరకు మాత్రమే పరిమితం కావడంతో మిగిలిన మార్గాలలో భక్తులు కాలినడకన వెళ్లే సమయంలో తీవ్రమైన వేడి తాళలేక ఆగిపోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ప్రసాదాల కౌంటర్ నుండి, అన్నదాత సత్రం అక్కడి నుండి పడమర మెట్లు వరకు నడవవలసిన భక్తులు కాలినడక నిప్పుల మీద నడుస్తున్నట్లు బాధను అనుభవిస్తున్నారు.

# మహానాడుకు తలనొప్పిగా మారిన తమ్ముళ్ల తగువులు

కడప, మే 12 తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు రంగం సిద్ధం అయింది. ఈసారి కడపలో మహానాడు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఊపు మీద ఉన్న తెలుగుదేశం పార్టీ జగన్మోహన్ రెడ్డికి ఓటమి రుచి చూపించింది. చివరకు ఆ కుటుంబానికి ఏకపక్షంగా అండగా నిలిచే కడప జిల్లాలో సైతం సత్తా చాటింది. అదే ఊపును కొనసాగించాలని భావిస్తూ కడపలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించింది. ఉమ్మడి ఏపీలో ఇంతవరకు కడపలో మహానాడు నిర్వహించలేదు. కానీ ఈసారి కనీ వినీ ఎరుగని రీతిలో మహానాడు నిర్వహించి సవాల్ విసరాలని భావిస్తోంది తెలుగుదేశం పార్టీ. ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడును అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

వాస్తవానికి మూడు నెలల కిందటే కడపలోమహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. తొలుత పులివెందులలో నిర్వహించేందుకు కడప జిల్లా నేతలు చాలా ఆసక్తి చూపారు. కానీ చివరకు కడప అయితే బాగుంటుందని ఒక అభిప్రాయానికి వచ్చారు. రాష్ట్ర నాయకత్వం సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తో పాటు రాయలసీమ జిల్లాకు చెందిన మంత్రులు, కీలక నేతలు మహానాడు ఏర్పాట్లలో భాగస్వామ్యం అయ్యారు. అయితే ఆదిలో కడప జిల్లా నేతలు ఐక్యంగా ముందుకు సాగారు. కానీ ఇప్పుడు కొందరు నేతలు ముఖం చాటేస్తున్నారు. అంతర్గత విభేదాలతో కడప జిల్లా నాయకులు మహానాడు ఏర్పాట్లలో పాలుపంచుకోవడం లేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. బీటెక్ రవి (నుంచి ఎమ్మెల్యే మాధవి వరకు పలువురు నాయకులు మహానాడు ఏర్పాట్లకు దూరంగా ఉన్నారు. కమలాపురం ఎమ్మెల్యే సతీష్ రెడ్డికి మహానాడు నిర్వహణ బాధ్యతలు అప్పగించడాన్ని మిగతా నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. నిజానికి మహానాడు జరుగుతోంది కమలాపురం నియోజకవర్గం పరిధిలోనే. దీంతో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సతీష్ రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించారు. అయితే తమకు ఎలాంటి బాధ్యతలు అప్పగించకపోవడాన్ని మిగతా నేతలు సహించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా బీటెక్ రవి వర్గం అసహనంతో ఉంది. ఇక కడప ఎమ్మెల్యే మాధవి సైతం ఏర్పాట్లకు దూరంగా ఉన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో తన భాగస్వామ్యం లేకపోవడాన్ని ఆమె జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర నాయకులు వెంట కేవలం కమలాపురం ఎమ్మెల్యే సతీష్ రెడ్డి మాత్రమే కనిపిస్తున్నారు. మిగతా నేతలు అంతా ముఖం చాటేస్తున్నారు. మరోవైపు కమలాపురం ఎమ్మెల్యే సతీష్ రెడ్డి మాటలు కాక రేపుతున్నాయి. మహానాడు ఏర్పాట్లలో ఎవరు కలిసి వచ్చినా కలుపుకొని వెళ్తామని.. ఎవరు రాకపోయినా పనులు ఆగబోవని ఆయన మీడియా ముఖంగా తేల్చి చెప్పడం మరింత వివాదానికి ఆజ్యం పోసింది. కడప జిల్లాలో మహానాడు విజయవంతంగా పూర్తి చేసి జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసరాలని భావించింది టిడిపి నాయకత్వం. కానీ క్షేత్రస్థాయిలో కడప జిల్లా టిడిపి నేతలు పెద్దగా ఆసక్తి చూపకపోవడం మైనస్ గా మారుతోంది. దీనిపై హై కమాండ్ కు సైతం ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. మరి అధి నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# మద్యం కుంభకోణంలో తవ్వేకొద్ది విస్తుపోయే నిజాలు

నెల్లూరు మే 12, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే సిఐడి ప్రాథమిక స్థాయి విచారణ చేపట్టింది. అటు తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటయింది. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి దర్యాప్తు బృందం విచారణను కొనసాగించింది. దాదాపు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో చాలామంది అనారోగ్యానికి గురైనట్లు నిపుణుల కమిటీ సంచలన నివేదిక ఇచ్చింది. కాలేయంతో పాటు నాడీ సంబంధిత వ్యాధులు భారీగా పెరిగాయని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ జరిగిందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడి ఎంట్రీ ఇచ్చింది. సిట్ దర్యాప్తు నివేదిక అనుగుణంగా విచారణ చేపట్టేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం పై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. అదే సమయంలో నిపుణుల కమిటీ సైతం అప్పటి మద్యంతో జరిగిన అనారోగ్య అనర్థాలను గుర్తించే పనిలో పడింది. అయితే నిపుణుల విచారణలో సంచలన అంశాలు బయటపడ్డాయి. 2019 నూతన మద్యం పాలసీ అందుబాటులోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. అయితే ఈ దుకాణాల్లో లభించిన మద్యం తాగిన వారిలో కాలేయవ్యాధులు రెట్టింపు అయ్యాయి. సాధారణంగా మద్యం తాగితే కాలేయ వ్యాధులు సంక్రమిస్తుంటాయి. 2014 నుంచి 2019 మధ్య 14 వేల వరకు ఉన్న మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధులు.. 2019 తర్వాత రెట్టింపు అయ్యాయి. రికార్డు స్థాయిలో 29,369 కి పెరిగాయి. ఐదేళ్లతో పోలిస్తే ఏకంగా 100% రుగ్మతలు పెరిగాయి. నాడీ సంబంధిత వ్యాధుల పరిస్థితి కూడా అలానే ఉంది. ఏకంగా నాడీ వ్యాధులు 892 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మద్యం తాగిన వారిలో 2014 నుంచి 2019 మధ్య నాడి సంబంధిత వ్యాధిగ్రస్తులు 1276 మంది ఉంటే.. 2019 తర్వాత ఆ సంఖ్య 12,663 కు చేరడం విస్మయ పరుస్తోంది. కిడ్నీ వ్యాధులు, మానసిక రుగ్మతలకు అప్పటి మద్యం కారణమని తాజా విచారణలో వెల్లడయ్యింది. 2019 అక్టోబర్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రారంభించింది. అయితే అంతకుముందు అన్ని రకాల ప్రీమియం బ్రాండ్లు అందుబాటులో ఉండేవి. కానీ దేశంలో ఎక్కడా చూడని, వినని మద్యం బ్రాండ్లు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించేవి. అప్పట్లో నాసిరకం మద్యం అమ్మకాలపై విపక్షాలు గట్టిగానే ప్రశ్నించాయి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెట్టింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం డిస్టలరీలన్నీ వైయస్సార్సీపీ నేతల వేనని ఆరోపణలు ఉన్నాయి. ఏ కంపెనీ కమిషన్లు ఎక్కువగా ముట్టచెబితే వాటి సరఫరాకు అప్పటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేది. మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన రాజ్ కసిరెడ్డి నేతృత్వంలో అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు హైదరాబాదులో ఈ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి మద్యం సీసా పై 50 రూపాయల కు తగ్గకుండా కమిషన్లు దండుకున్నారని సిట్ దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. నాసిరకం మద్యం సరఫరా చేసి.. ప్రజారోగ్యానికి భంగం వాటిల్లినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. చాలా రుగ్మతలతో ప్రజలు చనిపోయారు. కానీ అవన్నీ నాసిరకం మద్యం వల్లేనని ఆరోపణలు వచ్చినా.. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస స్థాయిలో కూడా స్పందించలేదు. ఇప్పటివరకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ చేపట్టింది. విచారణలో తేలిన అంశాలను.. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈడి మరోసారి దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా దర్యాప్తులో పలు అంశాలపై దృష్టి పెట్టింది. అప్పట్లో జాతీయ ప్రీమియం బ్రాండ్లను పక్కనపెట్టి.. వైయస్సార్ కాంగ్రెస్ నేతలకు చెందిన కంపెనీల నుంచి, కమిషన్లు ఎక్కువగా ఇచ్చిన సంస్థల నుంచి మద్యం ఆర్డర్ చేసినట్లు పక్కా ఆధారాలు సేకరించినట్లు సమాచారం. జాతీయస్థాయిలో పేరుమోసిన ప్రీమియం మద్యం బ్రాండ్లను పక్కనపెట్టి.. ఆంధ్ర గోల్డ్ విస్కీ, గుడ్డ ఫ్రెండ్స్ విస్కీ, డేర్ హౌస్ బ్రాందీ, ఛాంపియన్ స్పెషల్ విస్కీ, హాట్స్ డిజైర్ విస్కీ వంటి కొత్త, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన ప్రాణులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేశారని తాజాగా తేలింది. కేవలం నాసిరకం మద్యంతో ఏపీ ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లిందని తెలియడం సంచలనం కలుగుతోంది. ఈడి ఎంట్రీ తో మద్యం కుంభకోణం లో అసలు సిసలైన నిజాలు వెలుగు చూసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# మే 15 నుంచి టీచర్ల ట్రాన్స్‌ఫర్స్

విజయవాడ, మే 12, ఏపీలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలయ్యాయి. మే 15 నుంచి ఆన్‌లైన్‌లో ఉపాధ్యాయుల బదిలీలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ, బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే విడుదల చేయనుంది. ఏపీలో ఉపాధ్యాయులకు ఈ ఏడాది బదిలీల చట్టం ప్రకారం తొలిసారి నిర్వహించనున్నారు. బదిలీ చట్టాన్ని అంధులైన ఉపాధ్యాయులు హైకోర్టులో సవాలు చేశారు. వారి బదిలీలపై స్టేటస్‌కో విధించింది. ఆ పోస్టులను మినహాయించి, మిగిలిన వాటికి బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. ఉపాధ్యాయులు బదిలీల కోసం ఆప్షన్స్ పెట్టుకునేందుకు అవకాశం కల్పిస్తారు. కోర్టు తీర్పుకు లోబడి ఆ తర్వాత అంధులైన ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహిస్తారుఉపాధ్యాయుల బదిలీలకు మే 15 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని విద్యా శాఖ అధికారులు నిర్ణయించారు. బదిలీల్లో భాగంగా ప్రధానోపాధ్యాయులను మొదట బదిలీ చేస్తారు. ఆ తర్వాత ఖాళీ అయిన స్థానాలు, కొత్తగా అవసరమయ్యే వాటిల్లో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పిస్తారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో ఖాళీల మేరకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు కల్పిస్తారు. ఈ పోస్టుల అవసరం తక్కువగా ఉన్నట్లు విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. బదిలీల్లో భాగంగా ఎస్జీటీలకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతులు కల్పిస్తారు. సబ్జెక్టు టీచర్లకు ఆదర్శ పాఠశాలల హెడ్ మాస్టార్లుగా అవకాశం ఇస్తారు. ఉమ్మడి జిల్లాల వారీగా ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్‌ను విద్యాశాఖ సిద్ధం చేసింది. జీఓ-117కు ప్రత్యామ్నాయంగా ఇప్పటికే పోస్టులను హేతుబద్ధీకరణ పూర్తిచేశారు. ఈ ఏడాది బదిలీలను ఆన్లైన్లోనే నిర్వహిస్తారు. మే 31 నాటికి 8 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు, అయిదేళ్ల సర్వీసు పూర్తయిన హెచ్ఎంలకు తప్పనిసరిగా బదిలీ ఉంటుంది. ఉపాధ్యాయులుగా రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ఠ సర్వీసు పూర్తయినా ఆప్షన్లను నమోదు చేయకపోతే బదిలీ ప్రక్రియ పూర్తయిన తర్వాత మిగిలిన స్థానాలకు వారిని బదిలీ చేస్తారు. ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకే పాయింట్లు ఉంటే సీనియారిటీని ప్రామాణికంగా తీసుకుంటారు. ఆ తర్వాత వయసును పరిశీలిస్తారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు నెలకు ఒకటి చొప్పున గరిష్ఠంగా 10 మైనస్ పాయింట్లు ఉంటాయి.

ఖాళీల గుర్తించేది ఇలా?

మే 31 నాటికి పదవీ విరమణ చేసిన పోస్టులతో సహా ఖాళీలను భర్తీకి ప్రాతిపదికగా తీసుకుంటారు. ఏడాదికి మించి అనధికారికంగా గైర్హాజరైన టీచర్ల స్థానాలతో పాటు ఉన్నత చదువుల కోసం టీచర్లు సెలవులు తీసుకుంటే వాటిని ఖాళీగా చూపుతారు.

# చిత్తూరు జల్లా నేతల్లో దడే దడ

తిరుపతి, మే 12, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీ నేతలు గత ప్రభుత్వం హయాంలో ప్రధాన పాత్ర పోషించారు. ప్రభుత్వం మారిపోవడంతో..ఇప్పుడా పార్టీ సీనియర్ నేతలకు కేసుల టెన్షన్ పట్టుకుందట. జిల్లాలో ఏ మూలకు వెళ్లినా?సీఐడీ కేసుల గురించే చర్చ జరుగుతోంది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక వైసీపీ కేడర్ తలలు పట్టుకుంటోందట. ప్రస్తుతం జిల్లాలో ఏ ఇద్దరు ముగ్గురు కార్యకర్తలు కలిసినా?సిఐడి ఎలా ముందుకు వెళుతుంది ? ఆ కేసులు నాయకుల మెడకు చుట్టుకుంటుందా ? అనే చర్చ జరుగుతోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డికి ఊహించని షాక్ తగిలింది. మదనపల్లి ఫైల్స్ దగ్ధం కేసులో?తమ తప్పేమీ లేదని ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ సవాల్ విసిరారు పెద్దిరెడ్డి. సీనియర్ అసిస్టెంట్ కస్టడీలో ఉండగానే?పెద్దిరెడ్డి అనుచరుడు మాధవరెడ్డిని అరెస్టుతో షాక్ తగిలిందట. పెద్దిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి తుకారాం ప్రస్తుతం విదేశాల్లో ఉన్నాడు. ఆయనపై సీఐడీ లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో పెద్దిరెడ్డికి టెన్షన్ పట్టుకుందట.మదనపల్లి పరిసర ప్రాంతల్లో గద్దల్లా భూములు కాజేసిన వారంతా?భయంతో వణికిపోతున్నారట. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీపై మంగళంపేట అటవీ భూములతో పాటు తిరుపతి బుగ్గమఠం భూముల ఆక్రమణ కేసులు ఉన్నాయి. ఈ భూములపై సర్వే కూడా పూర్తయింది. అటు నకిలీ ఎపిక్ కార్డుల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డి పాత్ర ఉన్నట్లు సీఐడీ ప్రాథమిక విచారణలో బయటపడిందట. దీనికి తోడు తుడా నిధులను సొంతానికి వాడారన్న దానిపై విజిలెన్స్ విచారణ సాగుతోంది. దీంతో ఈ రెండు కేసుల్లో చెవిరెడ్డికి చిక్కులు తప్పవని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ కేసులో ఐఎఎస్ గిరీషాతో పాటు మరో అధికారి సస్పెండ్ అయ్యాడు.మరోవైపు ఆడుదాం ఆంధ్రా కేసు?మాజీ మంత్రి రోజాకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. ఆడుదాం ఆంధ్రాలో నిధుల దుర్వినియోగం, టూరిజం శాఖలో దందాలు, ఏపిఐఐసి భూముల కొనుగోలు వ్యవహారంపై సీఐడీ విచారణ చేస్తోంది. శాప్ ప్రధాన కార్యాలయంలో సీఐడీ కీలక వివరాలు సేకరించిందట. ఈ కేసులో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయం?వైసీపీ నేతలను వెంటాడుతోంది. ఇక తిరుపతిలో టీడీఆర్ బాండ్స్‌పై విజిలెన్స్ విచారణ జరుగుతూనే ఉంది. టీడీఆర్ బాండ్లతో తిరుపతి నగర పాలక సంస్థ వంద కోట్లకుపైగా నష్టపోయిందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై త్వరలోనే కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. మాస్టర్ ప్లాన్ మార్పులో భూమన కరుణాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ కేసుల్లో స్పీడు పెరిగితే మరింత మంది నిందితులుగా మారే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది.జిల్లాలోని పెద్దిరెడ్డి ఫ్యామిలీ మదనపల్లి ఫైల్స్, అటవీ భూములు, బుగ్గమఠం భూముల అక్రమణ కేసుల్లో ఇరుక్కుపోయింది. చెవిరెడ్డిని నకిలీ ఓటర్ల జాబితా, తుడా నిధుల దుర్వినియోగం కేసులు, భూమన కుటుంబంపై నకిలీ ఎపిక్ కార్డులు, టిడిఆర్ బాండ్స్ కుంభకోణం కేసులు, కల్తీ నెయ్యి వ్యవహారంలో ఆరోపణలున్నాయి. మాజీ మంత్రులు రోజాపై ఆడుదాం ఆంధ్రాతో పాటు?టూరిజం శాఖలో అక్రమాల కేసులు వెంటాడుతున్నాయి. ఇలా జిల్లాకు చెందిన ప్రముఖులంతా సిఐడి టార్గెట్‌లో ఉన్నారట. దీంతో ఎప్పుడూ ఏం జరుగుతుందోననే ఆందోళన సదరు నేతలకు ఉందట. ఇప్పటి దాకా కేసులు పెట్టిన సీఐడీ?మరో అడుగు ముందుకు వేస్తే వాట్ నెక్స్ట్ అన్నది అంతుపట్టక తలలు పట్టుకుంటున్నారట జిల్లా నేతలు.

# మిత్రులు ఎవరు...శత్రువులు ఎవరు

భారత్?పాకిస్తాన్ మధ్య జరిగిన పరిమిత యుద్ధం, ఆపరేషన్ సింధూర్, భారత్‌కు అనేక రాజకీయ, దౌత్యపరమైన సత్యాలను వెల్లడించింది. ఈ యుద్ధం భారత్‌కు తన సన్నిహిత మిత్రులు, దాగి ఉన్న శత్రువుల గురించి స్పష్టమైన అవగాహనను అందించింది. ముఖ్యంగా, భారత్ గతంలో ఆర్థిక, రాజకీయ సహాయం అందించిన టర్కీ, ఈ సంక్షోభంలో పాకిస్తాన్ వైపు చేరడం భారత్‌కు ఒక పెద్ద ఆఘాతంగా పరిగణించబడింది. అదే విధంగా, అజర్‌బైజాన్ కూడా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం గమనార్హం. ఇది భారత పర్యాటకుల నుంచి గణనీయమైన ఆదాయాన్ని ఆర్జిస్తున్న దేశం. ఈ రెండు దేశాలు భారత ఆర్థిక సహాయాన్ని పొందుతూ పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం భారత దౌత్య విధానాలను పునర్విమర్శించేలా చేసింది.ఈ పరిమిత యుద్ధంలో చైనా పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచినప్పటికీ, దాని భారత్‌కు కొంత ఊరటనిచ్చింది. చైనా పాకిస్తాన్‌కు సరఫరా చేసిన ఆయుధాలు తక్కువ నాణ్యత (ఃగ్రేడ్) కలిగినవిగా ఉన్నాయని తెలిసింది. చైనా వద్ద అత్యాధునిక ఆయుధాలు ఉన్నప్పటికీ, వాటిని పాకిస్తాన్‌కు అందించకపోవడం వెనుక ఒక వ్యూహాత్మక ఆలోచన ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పాకిస్తాన్‌పై చైనాకు పూర్తి నమ్మకం లేకపోవడం, అలాగే అమెరికాతో పాకిస్తాన్ సంబంధాలను దృష్టిలో ఉంచుకుని, తన అత్యాధునిక సాంకేతికత బయటపడకుండా జాగ్రత్తపడిందని అంచనా. ఈ విషయం భారత్‌కు చైనా యొక్క నిజమైన ఉద్దేశాలను అర్థం చేసుకోవడానికి సహాయపడింది, దీని ఫలితంగా పాకిస్తాన్ యొక్క సైనిక సామర్థ్యం భారత్‌కు పెద్ద ముప్పుగా మారలేదు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు అనుకూలంగా ఉంటారని భావించినప్పటికీ, ఈ యుద్ధంలో అమెరికా నిష్పక్షపాత వైఖరి భారత్‌కు కీలకమైన పాఠంగా నిలిచింది. ట్రంప్ పాకిస్తాన్‌కు అందించే ఆర్థిక సహాయంలో కోతలు విధించినప్పటికీ, యుద్ధ సమయంలో రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి సిద్ధపడ్డారు. ఈ వైఖరి భారత్‌కు అమెరికా దౌత్యపరమైన విధానాలను స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. ముఖ్యంగా కీలక సమయాల్లో అమెరికా తన స్వప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నడుచుకుంటుందని తెలిసింది. గతంలో జో బైడెన్ అధ్యక్షత్వంలో పాకిస్తాన్‌కు మరింత మొగ్గు చూపిన నేపథ్యంలో, ట్రంప్ ఈ వైఖరి భారత్‌కు ఊరటనిచ్చినప్పటికీ, అమెరికాపై అతిగా ఆధారపడకూడదనే సందేశాన్ని కూడా ఇచ్చింది.ఇక ఈ యుద్ధంపై జీ7 దేశాలు భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నప్పటికీ, ఈ యుద్ధంలో శాంతి స్థాపనకు పిలుపునివ్వడంతోపాటు నిష్పక్షపాతంగా వ్యవహరించాయి. ఇది భారత్‌కు అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. అయితే, ఒక సానుకూల అంశం ఏమిటంటే, ఏ ప్రముఖ ముస్లిం దేశం కూడా పాకిస్తాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదు. గత దశాబ్దంగా ప్రధాని నరేంద్ర మోదీ నిర్మించిన విదేశీ యాత్రలు, దౌత్యపరమైన విధానాలు ఈ విషయంలో కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలతో భారత్ బలమైన సంబంధాలు ఈ సంక్షోభంలో పాకిస్తాన్‌ను ఒంటరిగా నిలబెట్టడంలో సహాయపడ్డాయి.ఈ పరిమిత యుద్ధం ద్వారా పాకిస్తాన్ సైనిక సామర్థ్యం, రాజకీయ వ్యూహాల గురించి ప్రపంచానికి స్పష్టమైన చిత్రం అందింది. 'సరుకు తక్కువ, చప్పుడు ఎక్కువ' అనే సామెత పాకిస్తాన్‌కు సరిగ్గా సరిపోతుందని ఈ యుద్ధం నిరూపించింది. యుద్ధ సమయంలో పాకిస్తాన్ ప్రచార యంత్రాంగం అతిశయోక్తి కథనాలను వ్యాప్తి చేసినప్పటికీ, దాని సైనిక చర్యలు భారత్‌కు తీవ్రమైన నష్టం కలిగించలేకపోయాయి. ఈ యుద్ధం పాకిస్తాన్ ఆర్థిక బలహీనతలను, సైనిక పరిమితులను, అంతర్జాతీయ ఒంటరితనాన్ని బహిర్గతం చేసింది. ఈ పరిణామాలు భారత్‌కు భవిష్యత్తులో పాకిస్తాన్‌తో వ్యవహరించే విషయంలో మరింత దృఢమైన వైఖరిని అవలంబించే అవకాశాన్ని ఇచ్చాయి యుద్ధం భారత్‌కు అనేక పాఠాలను నేర్పింది. ముఖ్యంగా, దౌత్యపరమైన సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రక్షణ సామర్థ్యాలను మెరుగుపరచడం, అంతర్జాతీయ సమాజంలో తన ప్రభావాన్ని పెంచడం అవసరమని స్పష్టమైంది. భవిష్యత్తులో పాకిస్తాన్ ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించినా లేదా సరిహద్దు ఉద్రిక్తతలను సృష్టించినా, భారత్ దృఢమైన సైనిక, దౌత్యపరమైన చర్యలతో స్పందించేందుకు సిద్ధంగా ఉంది. ఈ యుద్ధం భారత్‌కు తన శక్తిని ప్రదర్శించే అవకాశాన్ని ఇచ్చింది, అదే సమయంలో అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను నేర్చుకునే అవకాశాన్ని కూడా అందించింది.

## వాతావరణం...

# కోస్తాలో ఓలా... రాయలసీమలో మరోలా

ఏలూరు, మే 12, రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓవైపు వడగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. మరోవైపు అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మే 13న ఉత్తరాంధ్ర ప్రాంతంలో వడగాలులు, రాయలసీమ ప్రాంతంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. కొన్ని ప్రాంతాలలో 42 నుంచి 43.5 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.. అని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. 29 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 41 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని స్పష్టం చేసింది. సోమవారంప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల, శ్రీకాకుళం జిల్లా జగ్గిలిబొంతలో 42.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 144 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని తెలిపింది. అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని.. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని స్పష్టం చేశారు.రాష్ట్రంలో మొత్తం 670 మండలాలు ఉన్నాయి. వాటిల్లో 8 మండలాల్లో ఆదివారం తీవ్ర వడగాలులు వీచాయి. 15 మండలాల్లో వడగాలుల ప్రభావం ఉంది. 647 మండలాల్లో సాధారణ కంటే కాస్త ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 12వ తేదీన 29 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉంది. 41 మండలాల్లో వడగాలుల ప్రభావం ఉంటుందని.. విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

ఉత్తరాంధ్రపై ప్రభావం..

మే 13వ తేదీన 65 మండలాల్లో తీవ్ర వడగాలులు ప్రభావం ఉంటుందని.. విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. 107 మండలాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. గ్రేటర్ రాయలసీమ ప్రాంతంలోని జిల్లాలపై వడగాలుల ప్రభావం పెద్దగా లేదు. సాధారణం కంటే కాస్త ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.వడగాలుల సమయంలో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తరచూగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తాగాలి. దాహం వేయకపోయినా సరే నీరు తాగడం ముఖ్యం. లేత రంగు దుస్తులు ధరించాలి. నలుపు వంటి ముదురు రంగు దుస్తులు వేడిని ఎక్కువగా గ్రహిస్తాయి. కాబట్టి లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించడం మంచిది. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రంగా ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. అత్యవసరమైతే గొడుగు, టోపీ, సన్ గ్లాసెస్ ఉపయోగించాలి.

ఆల్కహాల్ వద్దు..

శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలి. చల్లటి నీటితో స్నానం చేయడం, తడి గుడ్డతో శరీరాన్ని తుడుచుకోవడం ద్వారా శరీరాన్ని చల్లబరుచుకోవచ్చు. ఆల్కహాల్, కెఫీన్ కు దూరంగా ఉండాలి. ఇవి శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. బరువుగా ఉండే పనులు మానుకోవాలి. ఎక్కువ శ్రమతో కూడిన పనులు ఎండలో చేయకూడదు. ఇంట్లో చల్లని వాతావరణం ఉండేలా చూసుకోవాలి. ఫ్యాన్, కూలర్ లేదా ఏసీ ఉపయోగించి చల్లని వాతావరణాన్ని మెయింటెయిన్ చేయవచ్చు. వృద్ధులు, పిల్లలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వారిని జాగ్రత్తగా చూసుకోవాలి.

# యూపీలో డిఫెన్స్ కారిడార్

లక్నో, మే 12, (న్యూస్ పల్స్) భారత్?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ తన సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, యూపీ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌లలో ఒకటిగా, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్‌ను స్థాపించింది. రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మితమైన ఈ యూనిట్ ప్రారంభమైంది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబనను సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఒక సంచలనాత్మక ముందడుగుగా పరిగణించబడుతోంది.లక్నోలోని ఈ బ్రహ్మోస్ తయారీ యూనిట్ నిర్మాణం కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో పూర్తయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సమర్థతను ప్రదర్శిస్తుంది. డిసెంబర్ 2021లో ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్ కోసం 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించింది.శ్రీహరి ప్రతాప్ షాహి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిశితంగా పర్యవేక్షించి, రికార్డు సమయంలో పూర్తి చేసింది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణులతో పాటు ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తికి కూడా వేదికగా మారనుంది, లక్నోను రక్షణ తయారీ రంగంలో కొత్త గుర్తింపును సాధించే కేంద్రంగా నిలిపే అవకాశం ఉంది.బ్రహ్మోస్ క్షిపణి భారత్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రష్యాకు చెందిన ఎన్‌పిఓ మాషినోస్ట్రోయెని సంయుక్త సహకారంతో రూపొందిన అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఈ జాయింట్ వెంచర్‌లో భారత్ 50.5%, రష్యా 49.5% వాటాను కలిగి ఉంది, ఇది భారత ప్రభుత్వం విదేశీ ప్రభుత్వంతో చేపట్టిన తొలి రక్షణ సహకార సంస్థగా నిలిచింది. 'బ్రహ్మోస్' పేరు భారత్ యొక్క బ్రహ్మపుత్ర నది (బ్రం), రష్యా మోస్క్వా నది (శాంతి) నుంచి ఉద్భవించింది. 290?400 కిలోమీటర్ల పరిధి, మ్యాక్ 2.8 వేగం, 200?300 కిలోల వార్‌హెడ్‌తో, బ్రహ్మోస్ శత్రు రక్షణ వ్యవస్థలను ఛేదించగల సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారత్?పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో, లక్నోలో బ్రహ్మోస్ యూనిట్ స్థాపన భారత్ జాతీయ భద్రతను బలోపేతం చేసే కీలక చర్యగా పరిగణించబడుతోంది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా భారత సైన్యం యొక్క సన్నద్ధతను మరింత పటిష్టం చేస్తుంది. అదనంగా, ఈ ప్రాజెక్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ యూనిట్ సుమారు 500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది, అలాగే వేలాది నైపుణ్యం కలిగిన, సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధిని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యూపీలో ఏరోస్పేస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.లక్నోలోని బ్రహ్మోస్ యూనిట్ ఉత్తరప్రదేశ్‌లో అధునాతన రక్షణ తయారీ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ యూనిట్ రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలకు కొత్త ఊపును అందిస్తుంది, స్థానిక సంస్థలకు సాంకేతిక అభివృద్ధి, వ్యాపార అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూపీ డిఫెన్స్ కారిడార్ భారత్ యొక్క రక్షణ తయారీ రంగంలో కీలక కేంద్రంగా రూపొందుతోంది, ఇది జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, ఈ యూనిట్ భవిష్యత్తులో ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని కూడా చేపట్టే అవకాశం ఉంది, ఇది రాష్ట్రాన్ని రక్షణ ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.

# ఆర్థిక కష్టాల్లో పాకిస్తాన్

లాహోర్, మే 12, (న్యూస్ పల్స్) ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియాను మనం ప్రతిరోజూ ఉపయోగిస్తాం. కానీ భారతదేశంలో ఇంటర్నెట్ చాలా చౌకగా లభిస్తుంది. అదే మన పొరుగు దేశం పాకిస్తాన్‌లో రెండింతల ధర పలుకుతుంది. ఆశ్చర్యంగా ఉంది కదూ? మరి పాకిస్తాన్‌లో ఇంటర్నెట్ ఎంత ఖరీదైనదో, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వాడటానికి ఎంత ఖర్చవుతుందో వివరంగా తెలుసుకుందాం.పాకిస్తాన్‌లో 1 ఃః ఇంటర్నెట్ డేటా సగటు ధర దాదాపు రూ.30. అదే భారతదేశంలో ఈ డేటా రూ.12-రూ.14కి లభిస్తుంది. అంటే పాకిస్తాన్‌లోని ప్రజలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌లను ఉపయోగించడానికి భారతదేశం కంటే రెండింతల కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు.పాకిస్తాన్‌లో ప్రతి ఒక్కరూ రోజుకు 1 ఃః డేటాను ఉపయోగిస్తే నెలకు వారికి దాదాపు రూ.900 వరకు ఖర్చు అవుతుంది. అదే భారతదేశంలో ఈ ఖర్చు రూ.300-రూ.400లో ముగుస్తుంది. దీని కారణంగా పాకిస్తాన్‌లోని ప్రజలు సోషల్ మీడియా, వీడియో యాప్‌లను కొంచెం ఆలోచించి వాడుకుంటారు.భారతదేశమే కాకుండా, బంగ్లాదేశ్ కూడా పాకిస్తాన్ కంటే చౌకగా ఉంది. బంగ్లాదేశ్‌లో 1 ఃః డేటా ధర దాదాపు రూ.26, ఇది పాకిస్తాన్ కంటే రూ.4 తక్కువ. దీని అర్థం దక్షిణ ఆసియాలో పాకిస్తాన్ అత్యంత ఖరీదైన ఇంటర్నెట్ ఉన్న దేశాలలో ఒకటి.పాకిస్తాన్‌లో ఖరీదైన ఇంటర్నెట్ ప్రభావం అక్కడి ప్రజలపై స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడ చాలా మంది యువకులు ఆన్‌లైన్ క్లాసులు, ఫ్రీలాన్సింగ్ లేదా డిజిటల్ మార్కెటింగ్ వంటి పనులకు దూరంగా ఉంటున్నారు. ఎందుకంటే వారికి డేటా కొనడం కష్టంగా ఉంటుంది. అదే భారతదేశం వంటి దేశంలో చౌకైన ఇంటర్నెట్ డిజిటల్ ఇండియాను ప్రోత్సహిస్తోంది.అత్యంత చౌకైన ఇంటర్నెట్ ఎక్కడ లభిస్తుందో తెలుసా.. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత చౌకైన ఇంటర్నెట్ డేటా ఇజ్రాయెల్‌లో లభిస్తుంది. ఇక్కడ 1ఃః డేటా సగటు ధర 0.04 యూ డాలర్లు (సుమారు రూ.3.42). రెండవ అత్యంత చౌకైన డేటా కలిగిన దేశం ఇటలీ. ఇటలీలో 1 ఃః డేటా కేవలం రూ.9.91కి లభిస్తుంది.

## భారత్ కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ

ఇస్లామాబాద్, మే 12, (న్యూస్ పల్స్) భారత్ ? పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది.పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది.పాకిస్తాన్ శాంతి ? కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించింది , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది.ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమను రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ తెలిపింది.భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది.

# ఆ లింక్స్ తో జాగ్రత్త

హైదరాబాద్, మే 12, భారత్ పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గినా భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు హైదరాబాద్ పోలీసులు. ముఖ్యంగా సైబర్ వార్ విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భారత పౌరులను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పాక్ సైబర్ దాడులు చేస్తోందని నగర పోలీసులు తెలిపారు. కాబట్టి ప్రజలు, మరీ ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.పాక్ ఈ సైబర్ యుద్ధానికి మాల్వేర్‌లో 'డాన్స్ ఆఫ్ ది హిల్లరీ' అనే వైరస్‌ను వినియోగిస్తోంది. ఈ వైరస్‌ను వీడియో ఫైల్స్ లేదా డాక్యుమెంట్ రూపంలో పంపిస్తోంది. ఒకసారి ఇది యాక్టివేట్ అయితే మన మొబైల్స్, కంప్యూటర్స్ శత్రువుల ఆధీనంలోకి వెళ్లనట్టేనని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజల వ్యక్తిగత సమాచారంతో పాటు బ్యాంకింగ్ డేటాను చోరీ చేయడమే లక్ష్యంగా పాక్ ఈ సైబర్ అటాక్స్‌ను ప్లాన్ చేస్తోందని పోలీసులు అధికారులు చెబుతున్నారు. మాల్వేర్ అటాక్స్ ముప్పు ఉంటుందంతో నగర పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. అనుమానాస్పద ఫైల్స్, లింక్స్, అటాచ్‌మెంట్స్ ఓపెన్ చేయొద్దని సూచించారు. మరీ ముఖ్యంగా .జీఖాని, .పలీవ ఫైల్స్ ఓపెన్ చేయొద్దని చెబుతున్నారు. టెలిగ్రామ్, వాట్సాప్‌లో తెలియని నెంబర్స్ నుంచి లింక్స్ వస్తూ ఉంటాయి. అలాంటి వాటిని పట్టించుకోవద్దని సూచించారు.ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు మరిన్ని సూచనలు చేస్తున్నారు. తెలియని వ్యక్తులే కాదు.. తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చే ఫార్వర్డ్ లింక్స్ ఓపెన్ చేయొద్దు, వాటిని ఇతర్లకు ఫార్వార్డ్ చేయొద్దని సూచించారు. మెసేజింగ్ యాప్‌ల ద్వారా వచ్చిన ఒఖఐ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేస్తే ప్రమాదం కొని తెచ్చుకున్నట్టేనని హెచ్చరించారు. అత్యవసరం అనుకుంటే ఉనీనీణిక్షీవ ఖ్రీజీఎ వాటినీశీవ లేదా అధికారిక యాప్ స్టోర్‌ల నుంచి మాత్రమే ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. నఖిలు కూడా ఎవరికీ షేర్ చేయొద్దని చెబుతున్నారు సైబర్ క్రైమ్ అధికారులు. ఇక వాట్సాప్ లో వచ్చే ఫోటోలు, వీడియోలు ఆటోమేటిక్‌గా డౌన్ లోడ్ అయ్యే సెట్టింగ్స్ ఆఫ్‌లో ఉంచుకోవాలని చెబుతున్నారు పోలీసులు. అనుమానాస్పదమైన లింక్స్, అటాచ్ మెంట్స్ వస్తే ఇఎవలితీజీతిఎఎ.ణనీలు.తిని లో తెలియజేయాలని వినియోగదారులను హైదరాబాద్ పోలీసులు అలర్ట్ చేశారు.

## కార్మికుల పక్షపాతి ఎర్రన్న.

కమాన్ పూర్ కార్మికుల పక్షపాతి అడిషనల్ జనరల్ మేనేజర్ ఎం ఎర్రన్న అని కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి నారాయణ అన్నారు. ఆర్ జి టు వర్క్ షాప్ లో డీజీఎంగా పనిచేసి ఏజీ ఎం గా పదోన్నతి పై భూపాల్ పల్లి కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వేర్వేరుగా శాలువలతో పూలదండలతో సన్మానాలునిర్వహించారు. ఎర్రన్న కార్మికులతో మమేకమై స్నేహశీలి గా ఉండి ఒక అధికారి ఉండి కూడా చిన్న కార్మికులతో కలుపుగోలుగా వ్యవహరించి వర్క్ షాప్ కు సింగరేణిలో ఉత్తమ వర్క్ షాప్ గా తీసుకువచ్చిన ఘనత ఎర్రన్నకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఆయన స్పూర్తితోనే కార్మికులు సైతం బాగా పనిచేసి సింగరేణిలో వర్క్ షాప్ కు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజయ్ కుమార్ ఈశ్వర్ రెడ్డి ఫోర్ మెన్ రామారావు మరియు సంజీవ్, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

# ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు

కమాన్ పూర్ ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు అని కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం వైష్ణవి అనే చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుంది. వారిది పేద కుటుంబం కావడంతో వైష్ణవి తల్లి రమ్య సుధా.. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారాగోని సతీష్ ను కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ, 1, 33, 400 ల డబ్బులు జమ చేశారు. ఎస్. ఐ కొట్టె ప్రసాద్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధితురాలు తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ.. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు అండగా నిలిచినట్లు ఇక పై ముందుకూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు

నారగోని సతీష్ గౌడ్ , జబ్బార్ ఖాన్,ఇనగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్ గౌడ్, గుర్రం లక్ష్మిమల్లు, మల్యాల విజయ్ గౌడ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్ ,సయ్యద్ జాకీర్, ఎండి అఫ్సర్, చెన్నూరి అభిలాష్,పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, ఎండి అఫ్రోజ్ , సాజన్ పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ తరహాలో హైడ్రా

హైదరాబాద్, మే 12, హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారుమోగుతోంది.

ఇటీవలే దీనికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కులు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరించారు. హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 8వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. దీన్ని ముఖ్యంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'పేద, బలహీన వర్గాల పట్ల మానవత్వం, దయతో వ్యవహరించాలి.

అదే సమయంలో నీటి వనరులు, ప్రభుత్వ భూములపై అనధికారిక ఆక్రమణలను తొలగించాలి. పేదలకు సంబంధించిన కేసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి' అని సీఎం సూచించారుహైడ్రా సిబ్బంది వినియోగం కోసం కొత్త వాహనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో డీసీఎంలు, స్కార్పియో కార్లు, బైక్‌లు ఉన్నాయి. హైడ్రా కేవలం కూల్చివేతల సంస్థ కాదని, చట్టవిరుద్ధమైన ఆక్రమణల వల్ల నాలాలు మూసుకుపోవడం, స్వల్ప వర్షాలకే వరదలు రావడం వంటి సమస్యలను నివారించడానికి, ప్రజల ఆస్తులను రక్షించడానికి ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి వివరించారుహైదరాబాద్ నగరంలో వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలు, ఆస్తులను రక్షించడానికి హైడ్రా త్వరగా స్పందిస్తుందని అధికారులు చెబుతున్నారు.

ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటుంది.

భవిష్యత్తులో సంభవించే విపత్తులను అంచనా వేయడానికి రిస్క్ అసెస్‌మెంట్ డేటాబేస్‌ను కూడా హైడ్రా నిర్వహిస్తుంది.నీటి నిలుపుదల, రోడ్లు దెబ్బతినడం, ఇతర విపత్తుల సమయంలోనూ హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది. ఆయా సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి.. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటుంది. తద్వారా ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తుంది. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం అని చాలామంది ప్రచారం చేస్తున్నారని.. కానీ హైడ్రా అనేక విధులు నిర్వర్తిస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

# బలం...బలగం... రంగనాథే...

హైదరాబాద్, మే 12, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి బలం, బలగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చి పెట్టారు. హైడ్రాకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించిన రేవంత్ రెడ్డి దానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందితో పాటు అన్ని రకాల వాహనాలను సమకూర్చారు. దీన్ని బట్టి హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత ప్రయారిటీ ఇస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. హైడ్రా కూల్చివేస్తుందని గగ్గోలు పెడుతున్న వారంతా ఆక్రమించుకున్న వారే. నాలాలు, చెరువులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో హైదరాబాద్ నగరానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు శ్రీకారం చుట్టారు.ఇందులో ధనికులు, పేదలు అన్నది తేడా లేకుండా హైడ్రాకూల్చివేతలను ప్రారంభించింది. ప్రారంభంలో హైడ్రా మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఎన్నో విమర్శలు వచ్చాయి. విపక్షాలు మాత్రమే కాదు. స్వపక్షం నుంచి కూడా హైడ్రా ఏర్పాటు తో పాలకవర్గం ఘాటైన విమర్శలు ఎదుర్కొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే హైడ్రాను వ్యతిరేకించారు. ఇక ఎటూ ప్రతిపక్షాలు కూడా సహజంగా హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే ఏర్పాటు చేసిందంటూ విమర్శలకు దిగింది. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా దానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల హైడ్రా పోలీస్ స్టేషన్ ను స్వయంగా ప్రారంభించి తనపై వచ్చే విమర్శలకు ఆయన చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. హైడ్రాకు తాను అండగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ గట్టిగా సిగ్నల్స్ పంపగలిగారు.హైదరాబాద్ మరో బెంగళూరు, చెన్నై, ముంబయి నగరాలతో పోటీ పడకుండా ఉండాలంటే.. మనం కొన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నిజమే బెంగళూరు, చెన్నై, ముంబయి వంటి నగరాలు చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఇకవేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. అలాగే హైదరాబాద్ లో 960 చెరువులు ఉండగా, ఇందులో 461 చెరువుల్లో ఆక్రమణలు చోటు చేసుకోవడంతో ముందు వాటిని తొలగించే ప్రయత్నం హైడ్రా చేస్తుంది. మరొక వైపు ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి సర్కార్ పరం చేయగలిగింది. దీనివల్ల ప్రభుత్వానికి లాభం చేకూర్చడమే కాకుండా హైదరాబాద్ నగర భవిష్యత్ కు కూడా హైడ్రా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక హైడ్రా జూలు విదిలిస్తుందని, వరసగా ఆక్రమణలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

# ఎమ్మార్పీఎస్ మునిపల్లి మండల కన్వీనర్ గా జంగం విజయ్ ప్రసాద్ మాదిగ

**అందోల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేద్దా**

**మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి .**



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి మే 12(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/మునిపల్లి:ఎమ్మార్పీఎస్ మునిపల్లి మండల కన్వీనర్ గా జంగం విజయ్ ప్రసాద్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,అంతారం గ్రామం, మండలం మునిపల్లి, ఆందోల్ నియోజకవర్గం లో ఎమ్మార్పీఎస్ మునిపల్లి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం జంగం విజయ్ ప్రసాద్ మాదిగ అధ్యక్షతన, అలాగే జంగం నవీన్ మాదిగ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హాజరై మాదిగలంతా ఐక్యంగా మందకృష్ణ మాది గారి అడుగుజాడల్లో నడవాలని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేయాలని అందోల్ నియోజకవర్గం అలాగే మునిపల్లి మండలం ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలని ఎమ్మార్పీఎస్ ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేసి బలోపేతం చేసి భవిష్యత్తులో రాజ్యాధికారం దిశగా ప్రయాణించాలని పద్మశ్రీ మందకృష్ణ మాది గారి ఆదేశాల మేరకు ముందుకు నడవాలని ఆయన కోరారు, మునిపల్లి మండల ఎంఆర్పిఎస్ మండల కన్వీనర్ గా జంగం విజయ్ ప్రసాద్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, కో కన్వర్ గా హరిజన కార్తీక్ మాదిగను ఎన్నుకోవడం జరిగింది, కార్యక్రమంలో గంధ గల వీరయ్య ఎం ఎస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు, నల్లోల్ల ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆశన్నోల్ల దుర్గా దాస్ మాదిగ, మునిపల్లి మండల మాదిగ యువకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి 1000 మందికి 922 మందే ఆడపిల్లలు

హైదరాబాద్, మే 12, ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అంటారు .. వారి రాకతో ఇల్లు కళకళలాడుతుంది. సంతోషంతో నిండిపోతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం నిజంగా ఆందోళన కలిగించే విషయం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.

అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోంది? ఎందుకు ఆడపిల్లల సంఖ్య తగ్గుతోంది?కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన ఒక నివేదిక తెలంగాణ రాష్ట్రం గురించి కొన్ని ఆందోళనకరమైన విషయాలను వెల్లడించింది.

రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు జన్మించగా, 2021 నాటికి ఈ సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2021లో ప్రతి వెయ్యి మంది అబ్బాయిలకు కేవలం 922 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు. ఇది నిజంగా కలవరపరిచే విషయం.మరోవైపు, తెలంగాణలో జననాల రేటు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు ఈ నివేదిక తేల్చింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1,96,166 మంది పిల్లలు జన్మిస్తే, పట్టణ ప్రాంతాల్లో ఏకంగా 4,15,485 మంది జన్మించారు. అంటే, పట్టణాల్లో జననాల సంఖ్య గ్రామీణ ప్రాంతాల కంటే రెండింతలు ఎక్కువగా ఉంది. 2021లో మొత్తం పుట్టిన పిల్లల్లో 3.18 లక్షల మంది మగ శిశువులు ఉండగా, ఆడ శిశువుల సంఖ్య 2.93 లక్షలుగా నమోదైంది.ఇక మరణాల విషయానికి వస్తే.. 2021లో కోవిడ్ మహమ్మారి కారణంగా తెలంగాణలో మరణాల సంఖ్య 15.4శాతం పెరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1.08 లక్షల మంది మరణిస్తే, పట్టణ ప్రాంతాల్లో 1.26 లక్షల మంది చనిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 2021లో మొత్తం 2.34 లక్షల మంది మరణించగా, వారిలో పురుషులు 1.35 లక్షలు, మహిళలు 98 వేల మంది ఉన్నారు. నవజాత శిశువుల మరణాల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా శిశువులు మరణించడం గమనార్హం.మరణించిన వారి వయస్సుల ప్రకారం చూస్తే.. 2021లో మరణించిన 2.34 లక్షల మందిలో 76 శాతం మంది 55 ఏళ్లకు పైబడిన వారే ఉన్నారు. వివిధ వయస్సుల వారిలో మరణాల సంఖ్యను పరిశీలిస్తే, 35-44 ఏళ్ల మధ్య వయస్సు వారు 12 వేల మంది, 45-54 మధ్య వయస్సు వారు 22 వేల మంది, 55-64 మధ్య వయస్సున్న వారు 42 వేల మంది, 65-69 ఏళ్ల మధ్య వయస్సు వారు 85 వేల మంది, 70 ఏళ్లు పైబడిన వారిలో 51 వేల మంది మరణించారు. నవజాత శిశు మరణాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, పెద్దపల్లి జిల్లా రెండో స్థానంలో నిలిచింది. 2021లో తెలంగాణలో మొత్తం 6.11 లక్షల మంది పిల్లలు జన్మించగా, అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 95,666 మంది జన్మించారు. అతి తక్కువగా ములుగు జిల్లాలో కేవలం 3,868 మంది పిల్లలు మాత్రమే జన్మించారు. జననాల విషయంలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, వరంగల్ అర్బన్, నల్గొండ, ఖమ్మం జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# మాకో పదవి... నేతల కోసం నిరీక్షణ

కరీంనగర్, మే 12,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం నాయకులు గాంధీభవన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి పదవులు దక్కించుకునేందుకు ఎవరిస్థాయిలో వారు పైరవీలు ప్రారంభించారు.ఎలాగైనా అవకాశం కల్పించాలని పార్టీ అగ్రనేతలను ప్రసన్నం చేసుకునేందుకు గాంధీభవన్, మినిస్టర్ క్వార్టర్సకు పరుగులు తీస్తున్నారు. పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి పోరాటాలు చేసిన తమకు ఇప్పుడు తప్పకుండా అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కష్టకాలంలో పార్టీలో కొనసాగిన తమకు అవకాశమిస్తే పార్టీని మరింత లోపేతం చేస్తామని ధీమాగా ఉన్నారు.అధ్యక్షుడిగా ఉన్న మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పదవీకాలం పూర్తయింది. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మెన్నేని రోహిత్ రావు, పత్తి కృష్ణారెడ్డి, వైద్యుల ఆంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అశావహుల జాబితాలో ఉన్నారు.వీరితోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూడా ఈ పదవి చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ క్రమశిక్షణ సంఘం ఇటీవలే సస్పెండ్ చేసింది. తరచుగా అగ్రనేతలపై విమర్శలు గుప్పిస్తున్నారన్న కారణంతో ఆయనపై వేటు వేసిన సంగతి తెలిసిందే.దీంతో ఈ పోస్టు ఖాళీ అయింది. ఈ స్థానం కోసం అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి పోటీ పడుతున్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇటీవలి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో స్వల్ప వ్యత్యాసంతో ఓడిపోయిన నేపథ్యంలో తనకు డీసీసీ ప్రెసిడెంట్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పదవుల్లో ఏదో ఒకటి ఇవ్వాలని పట్టుదలగా ఉన్నారు.గత ఎన్నికల సమయంలో తనకు అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదని, కనీసం పార్టీ అసెంబ్లీ పార్టీ బాధ్యతలు అప్పగించాలని కోరుకున్నారు. కరీంనర్ పార్టీకి నగర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తనకు పదవి కావాలని అధిష్టానాన్ని కోరకున్నా బాధ్యతలు అప్పగిస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్టీ అధికారంలో లేని కాలంలో నగర అధ్యక్షునిగా సేవలందించిన పేరు ఆయనకు ఉంది.ఇదిలా ఉంటే పార్టీ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావుకు కరీంనగర్ అసెంబ్లీకి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యతను అప్పగించినట్లు తెలిసింది. ఆయన పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఆశిస్తున్న క్రమంలో ఈ బాధ్యతలు అప్పగించడంతో ఆయనకు పదవి ఖాయమన్న ప్రచారం జరుగుతుంది.ఇటీవల గాంధీ భవన్ వద్ద ఆయన అనుచరులు పార్టీ అగ్రనేతల ఎదుట బలప్రదర్శన కూడా చేశారు. పోటీ తీవ్రంగా నెలకొన్న నేపథ్యంలో పార్టీ పదవులు ఎవరికి దక్కుతాయన్న ఆసక్తి కాంగ్రెస్ పార్టీలో నెలకొంది

# రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**రాజీవ్ యువ వికాసం 50 వేల నుండి లక్ష వరకు దరఖాస్తు దారులకు నో సిబిల్**

**రాజీవ్ యువ వికాస కమిటీ కన్వీనర్, డిఆర్డిఓ సాంబశివరావు**




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 12:**రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి అర్హులను ఎంపిక చేసిన జాబితాలను సంబంధిత శాఖల అధికారుల లాగిన్ లోకి పంపాలని రాజీవ్ యువ వికాస కమిటీ కన్వీనర్, డిఆర్డిఓ సాంబశివరావు తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లోరాజీవ్ యువ వికాస పథకం అమలు పై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలను కన్వీనర్ అందించారు. ఆన్ లైన్ లోని ఎక్సెల్ స్ప్రెడ్ షీట్ లో ఏరోజుకారోజు వెరిఫికేషన్, పెండింగ్ వివరాలు అప్ డేట్ చేయాలన్నారు. 50 వేల నుండి లక్ష వరకు దరఖాస్తు దారులకు సిబిల్ వెరిఫికేషన్ అవసరం లేనందున ముందుగా వాటిని పరిశీలించి బ్యాంక్ ల ద్వారా సెలెక్ట్ లిస్టును తెప్పించుకొని, కార్పొరేషన్ లాగిన్ లోకి పంపాలన్నారు. దరఖాస్తుదారుల ఎంపిక విషయంలో సంబంధిత అధికారుల మానిటరింగ్ తప్పనిసరి అని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ దరఖాస్తుదారులను ఆర్థికంగా ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్డిఎం వెంకటేశ్వరరావు, ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిన్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, జిల్లా ఉపాధిశాఖాధికారి రాధిక, మత్స శాఖాధికారి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవి వద్దు...పాతవి ముద్దు

హైదరాబాద్, మే 12, కరోనా తరువాత ప్రతి ఒక్కరి జీవితం పూర్తిగా మారిపోయింది. ఈ సమయం నుంచి ప్రతి ఒక్కరూ సొంతంగా ఇల్లు, వాహనం ఉండాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది సొంత ఇల్లు నిర్మించుకోవడంతో పాటు అపార్టు మెంట్లలో ప్లాట్ కొనుగోలు చేస్తున్నారు. అయితే సరైన ఆదాయం లేనివారు పాత ఇళ్లను కొనుగోలు చేస్తున్నారు. 2018-19 సంవత్సరం కంటే 2024-25 సంవత్సరానికి 5 శాతం పెరిగినట్లు ఇంటిగ్రేటేడ్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ స్క్వేర్ యార్డ్స్ నివేదిక తెలిపింది. ఈ కాలంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందినా.. మరోవైపు కొత్త ఇళ్లతో పాటు పాత ఇళ్లను కూడా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే కొత్త ఇళ్ల కంటే పాత ఇళ్లు ఎందుకు కొనుగోలు చేస్తున్నారంటే?2020 సంవత్సరం వరకు హైదరాబాద్ తో పాటు ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు అందుబాటులో ఉండేవి. కానీ కరోనా తరువాత పరిస్థితి మారిపోయింది. చాలా మంది సొంత ఇల్లు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు సొంతంగా ఇళ్లు నిర్మించుకోవడం కంటే.. రెడీమేడ్ గా ఉన్న ఇళ్లు కొనుగోలు చేయడానికే ఆసక్తి చూపారు. అయితే కొత్తగా అపార్ట్ మెంట్ లో ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపినా.. వాటి ధరలు అమాంతం పెరగాయి. దీంతో ఆదాయం తక్కువగా ఉన్న వారు సెకండ్ హ్యాండ్ ఇళ్ల కోసం ఆరా తీయడం మొదలు పెట్టారు. మరోవైపు చాలా మంది లగ్జరీ గృహాలను నిర్మించుకోవాలని అనుకోవడంతో మిడిల్ క్లాస్ పీపుల్స్ సెకండ్ హ్యాండ్ ఇళ్లను కొనుగోలు చేయాలని అనుకుంటున్నారు.ఈ పరిస్థితి హైదరాబాద్ లో కూడా ఉంది. రిజిస్ట్రేషన్ ప్రకారం 2024-2025 ఏడాదిలో మొత్తం 71వేల యూనిట్లు రిజస్ట్రేషన్ అయ్యాయి. వీటిలో 35 వేలు కొత్త ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఉంటే.. 36 వేలు సెకండ్ హ్యాండ్ రిజిస్ట్రేషన్లుగా నమోదయ్యాయి. 2024-25 సంవత్సరంలో మొత్తంగా ప్రైమరీ యూనిట్లు 49 శాతంగా ఉంటే .. సెకండరీ యూనిట్ల శాతం 51 శాతంగా ఉంది. కొత్త ఇల్లు కంటే పాత ఇల్లు కొనుగోలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే వీటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కొత్త ఇళ్లు నిర్మించుకోవాలంటే అనువైన ప్రదేశం కావాలి. అంతేకాకుండా తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నారు. అదే పాత ఇళ్లు సౌకర్యాలు ఉన్న ప్రాంతాల్లో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని అనుకుంటున్నారు. ఈ క్రమంలో పాత ఇళ్లకు డిమాండ్ పెరుగుతోంది.అయితే పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు తెలుపుతున్నారు. రీసేల్ ప్రాపర్టీస్ లో ఎక్కువ శాతం మోసం జరుగుతూ ఉంటాయని అంటున్నారు. పాత ఇల్లు కొనుగోలు చేసే ముందు వాటర్ లీకేజ్ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అందువల్ల పాత ఇల్లును వర్షా కాలంలో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి సమస్యలు ఉన్నా తెలిసిపోతుంది. పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా విక్రయదారుడిని నుంచి అసలు విషయాలు తెలుసుకోవాలి.

# మరో 20 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు

వరంగల్, మే 13, తెలంగాణలోని అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు రేవంత్ సర్కార్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి దశలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసింది. సర్వే అనంతరం 65వేల మంది లబ్ధిదారుల్లో ఇప్పటి వరకు 47వేల మంది లబ్ధిదారులకు కలెక్టర్లు ఇండ్లను సాంక్షన్ చేశారు. రీసర్వే పూర్తి అవుతున్నందున మిగతా వారికి కూడా త్వరలో కలెక్టర్లు ఇండ్లను సాంక్షన్ చేయనున్నారు. ప్రస్తుతం తొలి దశలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.

దశలో ఇప్పటి వరకు 20వేల ఇండ్ల నిర్మాణం బేస్మెంట్ పనులు మొదలుకాగా.. ఇందులో 5వేల మంది బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేశారు. ప్రభుత్వం నుంచి రూ.1లక్ష ఆర్థిక సాయం అందుకొని గోడలు కూడా నిర్మిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేస్తున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం తొలి దశ సాయం అందజేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అందుకు అనుగుణంగా గత కొద్దిరోజుల నుంచి ప్రతి సోమవారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు తొలిదశ సాయాన్ని అధికారులు జమ చేస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 100మంది బేస్మెంట్, గోడలు, స్లాబ్, ప్లాస్టింగ్ పూర్తి చేశారు. ఈ నెలాఖరుకు మరో కొంత మంది స్లాబ్ పూర్తి చేయనున్నారు. ఈ నెల చివరిలో సీఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.తొలి దశలో ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతుండగా.. రెండో విడుత లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత లబ్ధిదారుల ఎంపిక శనివారంతో ముగిసింది. 2.08లక్షల మందిని ఎంపిక చేసిన అధికారులు ఇందులో 1.05లక్షల మంది సర్వే పూర్తిచేసి కలెక్టర్లకు ఎంపీడీవోలు లిస్ట్ ను పంపించారు.జిల్లాఇన్చార్జి మంత్రి ఆమోదించగానే మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేయనున్నారు.

5 లక్షల్లో నిర్మాణం ఎలా

రాష్ట్రంలోని ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే తొలి విడత 71వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా.. ఇందులో 65వేల మంది అర్హులుగా తేలారు. వీరిలో 3వేల మంది లబ్ధిదారులు బేస్ మెంట్ పూర్తి చేయగా.. మరో 20వేల మంది ఇండ్ల నిర్మాణం స్టార్ట్ చేశారుమరోవైపు రెండో దశలో లబ్ధిదారుల ఎంపిక చివరి దశకు చేరుకుంది. ఈ పథకం కింద ప్రభుత్వం దశల వారిగా రూ.5లక్షలు నగదు అందజేస్తుంది. అయితే, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే నిర్మించుకోవాలని ప్రభుత్వ షరతు విధించిన విషయం తెలిసిందే. మరోవైపు ప్రభుత్వం ఇచ్చే సొమ్ముకంటే ఇంటి నిర్మాణంకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుండటంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు వెనుకాడుతున్నారు. అయితే, ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షల్లోనే ఇంటి నిర్మాణం పూర్తిచేసేందుకు ఓ సంస్థ ముందుకొచ్చింది.కేవలం ఆరుగురు వర్కర్ల సాయంతో, 75చదరపు గజాల్లో ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షల్లోనే 15రోజుల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు ఓ ప్రైవేట్ కంపెనీ ముందుకొచ్చింది. అంతేకాదు.. షేర్ వెల్ టెక్నాలజీని ఉపయోగించి ఎలాంటి ఇటుక వాడకుండా కేవలం అల్యూమినియం ఫ్రేమ్ వర్క్, కాంక్రీట్ గోడలతో పక్కా ఇంటిని హౌసింగ్ డిపార్ట్ మెంట్ పర్యవేక్షలో ఆ సంస్థ నిర్మించింది. ఇలా నాలుగు మోడల్ హౌస్ ల నిర్మాణాన్ని ఇప్పటికే పూర్తి చేసింది.రాష్ట్రంలోని నాలుగు నియోజకవర్గాల్లో హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారుల పర్యవేక్షణలో నాలుగు మోడల్ హౌస్ ల నిర్మాణాన్ని కంపెనీ పూర్తి చేసింది. ఆరుగురు కార్మికులు రోజుకు 16గంటలు పనిచేసి ఈ ఇండ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఈ ఇంటి నిర్మాణాలకు లైఫ్ టైం 30ఏండ్లుగా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఆయా చోట్ల పూర్తయిన ఇండ్లను త్వరలో మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించేందుకు హౌసింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ అధునాత షేర్ వెల్ టెక్నాలజీతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లలో 400 ఎస్ఎఫ్టీతో బెడ్ రూమ్, కిచెన్, హాల్, రెండు బాత్ రూమ్స్ తో 75గజాల జాగలో నిర్మిస్తున్నారు. 400 ఎస్ఎఫ్టీ నుంచి 600 ఎస్ఎఫ్టీ వరకు నిర్మించుకోవచ్చని, ఇందుకు మరికొంత ఎక్కు ఖర్చు అవుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం తాము 400 ఎస్ఎఫ్టీతో మోడల్ హౌస్ నిర్మించామని, ఈ ఇంటిలో కూడా సెల్ఫ్ లు, డాబా మీదకు వెళ్లేందుకు మెట్లు నిర్మించేందుకు కూడా అయ్యే ఖర్చును త్వరలో ఖరారు చేస్తామని, లబ్ధిదారులు అంగీకరిస్తే వారికి నచ్చిన విధంగా నిర్మించి ఇస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా , మే-12 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# కార్మికుల పక్షపాతి ఎర్రన్న.

కమాన్ పూర్ కార్మికుల పక్షపాతి అడిషనల్ జనరల్ మేనేజర్ ఎం ఎర్రన్న అని కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి నారాయణ అన్నారు. ఆర్ జి టు వర్క్ షాప్ లో డీజీఎంగా పనిచేసి ఏజి ఎం గా పదోన్నతి పై భూపాల్ పల్లి కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వేర్వేరుగా శాలువలతో పూలదండలతో సన్మానాలునిర్వహించారు. ఎర్రన్న కార్మికులతో మమేకమై స్నేహశీలి గా ఉండి ఒక అధికారి ఉండి కూడా చిన్న కార్మికులతో కలుపుగోలుగా వ్యవహరించి వర్క్ షాప్ కు సింగరేణిలో ఉత్తమ వర్క్ షాప్ గా తీసుకువచ్చిన ఘనత ఎర్రన్నకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఆయన స్ఫూర్తితోనే కార్మికుల సైతం బాగా పనిచేసి సింగరేణిలో వర్క్ షాప్ కు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజయ్ కుమార్ ఈశ్వర్ రెడ్డి ఫోర్ మెన్ రామారావు మరియు సంజీవ్, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా దరఖాస్తులు పరిష్కరించాలి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -12 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.హెచ్.జీ. సభ్యులకు ఎరువులు పురుగు మందుల దుకాణాలు

### 8 మహిళా సంఘాలకు లైసెన్స్ ల పంపిణీ

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -12 (ప్రజాబలం ప్రతినిధి**)ఇందిరా మహిళా శక్తి లో భాగంగా జిల్లాలోని ఎనిమిది మహిళా స్వశక్తి సంఘాలకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాల లైసెన్సు లను పంపిణీ చేసినట్లు
కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి కింద ఎస్ హెచ్ జీ లు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో జిల్లాలోని పలు సంఘాల బాధ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎనిమిది మహిళా స్వశక్తి సంఘాలకు లైసెన్సు లను పంపిణీ చేశారు.వేములవాడలోని శ్రీ ధనలక్ష్మి మండల సమాఖ్య సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్, ముస్తాబాద్ లోని గాయత్రి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, వేములవాడ శివరామ్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, కోనరావుపేట విశ్వదర్శిని గ్రామ సమాఖ్య సంఘం, గంభీరావుపేట విజయలక్ష్మి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట భాగ్యశ్రీ గ్రామైక్య సంఘం, తంగళ్ళపల్లి వినాయక పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారికి విక్రయాల లైసెన్సులు అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ గార్డ్ మచ్చేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### పోలీసు సాలరీ ప్యాకేజ్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి,"పోలీసు సాలరీ ప్యాకేజ్"కి మారాలి

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హోమ్ గార్డ్ మచ్చేందర్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంక్ నుండి యాక్సిడెంటల్ డెత్ క్రింద రూ: 34 లక్షల చెక్ లను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు,అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 31.12.2024 నాడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందిన హోమ్ గార్డ్ మచ్చేందర్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంక్ నుండి యాక్సిడెంటల్ డెత్ క్రింద 30 లక్షలను,ఇద్దరు పిల్లల ఎడ్యుకేషన్ కొరకు తలా 2 లక్షల చొప్పున మొత్తం రూ: 34 లక్షలు మంజూరు కావడం జరిగిందని, అట్టి చెక్ లను సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో మచ్చేందర్ భార్య భాగ్యలక్ష్మికి అందజేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు,అదేవిధంగా పోలీసు శాఖ నుండి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ త్వరగా అందేవిధంగా చూస్తామని,పోలీసు శాఖ వారికి, వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలను అంధించడం జరుగుతుందన్నారు,అధికారులు, సిబ్బంది పోలీసు సాలరీ ప్యాకేజ్ గురించి అవగాహన కలిగి, ఆయా బ్యాంక్ లలో ఉన్న సాలరీ అకౌంటులను పోలీసు సాలరీ ప్యాకేజ్ లోకి మార్చుకోవాలసిందిగా సూచించారు,ఈ సందర్భంగా మచ్చేందర్ మరణానంతరం రావలసిన యాక్సిడెంటల్ బెనిఫిట్స్ ను సకాలంలో అందించిన యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రాజేందర్,బ్యాంక్ యాజమాన్యాన్ని ఎస్పీ అభినందించారు,ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, ఆర్.ఐ డానియెల్, రాజశేఖర్ రెడ్డి, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రాజేందర్, సిబ్బంది మరియు మచ్చేందర్ కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

# రాజ్యసభ తన మొట్టమొదటి సమావేశం నిర్వహించింది ఈ రోజే

రాజ్యసభ అంటే రాష్ట్రాల సభ అని అర్థం. రాజ్యసభ సభ్యులను వివిధ రాష్ట్రాల శాసనసభల సభ్యులు ఎన్నుకుంటారు. అందుకే దీన్ని రాష్ట్రాల సభ అంటారు. దీని సభ్యుల సంఖ్య 250. ఇందులో రాష్ట్రాల నుండి 229,కేంద్రప్రాలిత ప్రాంతాల నుండి 9, 12 స్థానాలకు వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన వారిని రాష్ట్రపతి నామినేటు చేస్తారు.అయితే ప్రస్తుతం సభ్యుల సంఖ్య 245. ఇందులో రాష్ట్రాల నుండి 229, కేంద్రప్రాంత ప్రాంతాల నుండి 4, వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన వారిని రాష్ట్రపతి 12 మందిని నామినేటు చేస్తారు. సభ్యుల పదవీ కాలం 6 సంవత్సరాలు. ప్రతి రెండేళ్ళకు ఒకసారి మూడో వంతు సభ్యుల పదవీకాలం పూర్తవుతుంది. ఈ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. రాజ్యసభకు సభాపతి (ఛైర్మను) గా ఉపరాష్ట్రపతి వ్యవహరిస్తారు. సభ్యుల నుండి ఒకరిని ఉపసభాపతిగా ఎన్నుకుంటారు. లోక్‌సభ వలె రాజ్యసభ రద్దు కావడం అనేది ఉండదు. లోక్‌సభ వలెనే రాజ్యసభకు కూడా శాసనాధికారం ఉంటుంది. అయితే ఆర్థిక బిల్లులకు సంబంధించి, రాజ్యసభ నిర్ణయాన్ని తోసిరాజనే అధికారం లోక్‌సభకు ఉంది. ఇతర బిల్లులకు సంబంధించి ఇరు సభల మధ్యా వివాదం తలెత్తినపుడు రెండు సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తారు. అయితే రాజ్యాంగ సవరణకు సంబంధించిన విషయాల్లో రెండు సభల్లోనూ అంగీకారం పొందితేనే అది సాధ్యపడుతుంది. రాజ్యసభలో ఏదైనా విషయంపై ఓటింగు జరిపినపుడు, సమాన సంఖ్యలో ఓట్లు వచ్చినపుడు, సభాపతి తన నిర్ణాయక ఓటును వేస్తారు.రాష్ట్రపతి నామినేట్ చేసిన సభ్యులకు ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఓటు వేసే అధికారం ఉంది. అయితే రాష్ట్రపతి ఎన్నికల్లో మాత్రం వీరికి ఓటేసే అధికారం లేదు.రాజ్యసభ తన మొదటి సమావేశాన్ని 1952 మే 13 న నిర్వహించింది. ఈ సమావేశం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో జరిగింది.

# మంచిర్యాల జిల్లా కేంద్రం బిసి మేలు కోలుపు రథ యాత్ర

### మా వాటా మాకు దక్కల్సిందే
### బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 12 :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ రోజు మంచిర్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నది,జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినదించారు, జిల్లా కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్త వరకు ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు,కుల సంఘాలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ... ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ,ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా,ఉద్యోగ,వ్యాపార,రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని,జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు,గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని,బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత,తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు.

ఈ యాత్రకు స్థానిక తదితరులు స్వాగతం పలుకగా వద్దేపల్లి మనోహర్ అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ...బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు,ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, జాతీయ గీసి సంక్షేమ సంఘం నాయకులు డాక్టర్ నీలకండేశ్వర్ గౌడ్,డాక్టర్ రాజ్ కిరణ్,గుమ్ముల శ్రీనివాస్,వైద్య భాస్కర్, నేన్నెల నరసయ్య, బియ్యాల సత్తయ్య,బీసీ జేఏసీ జిల్లా నాయకులు వేముల మల్లేష్, గుండు రాజన్న, గరిగ చేరాలు, బీసీ విద్యార్థి సంఘం నాయకులు చేరాల వంశీ, తాళ్ల హరీష్ గౌడ్ బీసీ యువజన నాయకులు పెద్దల్ల చంద్రకాంత్, ఎండి లతీఫ్,భీమ్సేన్ బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికల భాస్కర్,రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు సుంకటి పోషెత్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు త్వరితంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### టెలిఫోన్,వాట్సాప్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.

రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, భూ సమస్యలు,డబుల్ బెడ్రూమ్ ఇండ్లు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను కలెక్టర్‌కు అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలంటూ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శాఖల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పరిష్కార వివరాలను రిమార్కుల విభాగంలో నమోదు చేయాలని సూచించారు.సమస్య పరిష్కారానికి సంబంధించిన సమాచారం దరఖాస్తుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారుఈ సందర్భంగా నిర్వహించిన టెలిఫోన్ ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫోన్లను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. దూర ప్రాంతాల ప్రజలు 91005 77132 నంబరును సంప్రదించి వాట్సాప్ ద్వారా సమస్యలు పంపవచ్చునని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని, అభ్యంతరాలను స్వీకరించాలని తెలిపారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మండల స్థాయిలో త్వరితంగా పరిశీలించి బ్యాంకులకు పంపించాలని సూచించారు.జిల్లాలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఉపాధి హామీ పనుల్లో త్రాగునీరు, టెంట్,ఓఆర్ఎస్ పొట్లాల అందుబాటును ఉంచాలన్నారు. ఇటీవల రుణాల మంజూరులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచిన గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష 2025 సందర్భంగా అండర్ సెక్షన్ 163

### బి ఎన్ ఎస్ ఎస్ అమలు:జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష 2025 ప్రవేశం కోసం జిల్లా లోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తేది: 13-05-2025 నాడు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు (08) పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేసి నిషేధిత ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ.

కావున జిల్లాలో 8 పరీక్షా కేంద్రాల వద్ద అండర్ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (పాత చట్టం 144 సెక్షన్) అమలులో ఉంటుంది అని తెలియచేసారు.అండర్ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం.

1) ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద గుమి కూడరాదు.

2) నిషేదిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దు.

3) అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్‌లను 13-05-2025 (ఉదయం 07.00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు) మూసివేయాలి.

పై నిషేధిత ఉత్తర్వులు 13-05-2025 (ఉదయం 07:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు) అమలులో ఉంటాయి

# గోవుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

### గోశాల షెడ్లలో పాగర్స్ ( నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలి.
### జీవాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలి.
### షెడ్లలో నిలువ చేసిన గడ్డిని తరలించి కోడెలకు కేటాయించాలి.
### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
### శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని గోవుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల న్యాణ్యత, సౌకర్యాలను పరిశీలించి వాటి సంఖ్య పై ఆరా తీశారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో గోవుల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత, త్రాగునీరు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వాటికి టీకాలు, ఇతర అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.

గోవుల వయసు ఆధారంగా...

గోవుల వయసు ఆధారంగా వాటిని వివిధ షెడ్లలో పెట్టాలని, గోశాలలోని షెడ్లలో ఫాగర్స్( నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని గోవులకు సరిపడా పచ్చిగడ్డిని మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ తో కూడిన పరికరాన్ని పెట్టాలని తద్వారా కోడెల పంపిణీ అనంతరం వాటి యొక్క లొకేషన్ ట్రాకింగ్ చేయవచ్చని పేర్కొన్నారు. వీటిని త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్లు వేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఏఈఓ శ్రీనివాస్, గోశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు.

కమాన్ పూర్ ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు అని కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం వైష్ణవి అనే చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుంది. వారిది పేద కుటుంబం కావడంతో వైష్ణవి తల్లి రమ్య సుధా.. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారాగోని సతీష్ ను కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ,1, 33, 400 ల డబ్బులు జమ చేశారు. ఎస్. ఐ కొట్టె ప్రసాద్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధితురాలు తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ.. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు అండగా నిలిచినట్లు ఇక పై ముందుకూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులునారగోని సతీష్ గౌడ్ , జబ్బార్ ఖాన్,ఇనగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్ గౌడ్, గుర్రం లక్మిమల్లు, మల్యాల విజయ్ గౌడ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్ ,సయ్యద్ జాకీర్, ఎండి అఫ్సర్, చెన్నూరి అభిలాష్,పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, ఎండి అఫ్రోజ్ , సాజన్ పాటు తదితరులు పాల్గొన్నారు

# బ్లూ స్టార్ స్కూల్ నిర్మల్ మైనారిటీ స్కూళ్ళలో నంబర్ 1 గా ఎస్ ఎస్ సి ఫలితాల్లో నిలిచింది




ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ సయ్యద్ ముజీబ్ ఖాద్రీ మాట్లాడుతూజి మా విద్యార్థులు ప్రతిభను చూపించి నిర్మల్ టాప్ 3 ర్యాంకులను సాధించారు

ఎస్ ఎస్ సి.టాపర్స్. 2024.25

1.సిమ్రా రహీన్. మోహమ్మద్ అజర్ ఉద్దీన్ 555/600

2.మారియా మాహీన్.షేక్ హుస్సేన్ 552/600

3.జావేరియా మహెవిష్.అజీజ్ హసన్ షరీఫ్ 545/600

4.మునజ్జా.సయ్యద్ సాదిక్ 524/600

5.మరియం తమన్నా. మోహమ్మద్ మన్సూర్ ఖాన్ 524/600

6.షజిమా అశ్వీన్.షేక్ అజీమ్ 513/600

7.బుష్రా.షేక్ లయాక్ అలీ 509/600

8.అలీనా మహెవిష్. షేక్ ఖలీమ్ 492/600

9.జావేరియా ఫిర్దౌస్. అంజద్ అలీ

10.ఖాన్ 491/600

10మొహమ్మద్. అయాన్ మోహమ్మద్ గుడ్‌హు 517/600

11.మొహమ్మద్ ముస్తే ఫా.మోహమ్మద్అబ్దుల్ ఖలీం499/600

12.అబ్దుల్ రహీమ్. అబ్దుల్ రషీద్ 496/600

ప్రత్యేక అభినందనలు తెలిపారు

ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ సయ్యద్ ముజీబ్ ఖాద్రీ విద్యార్థులకు, పతకాలు,సర్టిఫికెట్లు అందించి,విద్య ప్రాముఖ్యత గురించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు

# ప్రజావాణి ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలి: కమిషనర్ ఆర్.వి.కర్ణన్

## ప్రజావాణికి 62 ఆర్జీలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మే 12: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యత తో త్వరితగతిన పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు.
సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు బాధ్యతగా పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 62 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 40, ట్యాక్స్ సెక్షన్ 6, అడ్మినిస్ట్రేషన్ 3, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎఫ్.ఏ విభాగాలకు 2 చొప్పున, ల్యాండ్ అక్విజిషన్, హెల్త్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 5 ఫిర్యాదులు వచ్చాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 111 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 37, శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ లో 7, సికింద్రాబాద్ జోన్ లో 34, చార్మినార్ జోన్ లో 14, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఆర్జీ అందింది.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు వేణుగోపాల్, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, నళిని పద్మావతి, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, అడిషనల్ సిసిపి గంగాధర్ వీరన్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రబాద్ జోన్ లో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్.



**సికింద్రబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మే12 సికింద్రబాద్ జోన్ లో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్.తార్నాక, చిలకలగూడ, పాటి గడ్డ, రసూల్ పుర, ప్రకాశ్ నగర్ తదితర ప్రాంతాల్లో పరిశీలన తార్నాక జంక్షన్ ఐల్యాండ్ నిర్మాణ పనుల తో పాటు గ్రీనరీ ఇంప్రూవ్మెంట్ పనులను పరిశీలించిన కమిషనర్
చిలుకలగూడ HCITI -
RUB ప్రతిపాదిత స్థలం ను పరిశీలించారు.
%జడణ% తరలించని వారికి జరిమానా విధించాలని అధికారులకు ఆదేశించారు.
AOC - HCITI ప్రతిపాదిత రోడ్డు ను తనిఖీ చేసారు.
రసూల్పురా HCITI ఫ్లైఓవర్ ప్రతిపాదిత స్థలం, తో పాటు అలైన్మెంట్ పరిశీలన
పాటిగడ్డ ROB - HCITI ఫ్లైఓవర్ రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పరిశీలించారు.ఆస్తి పన్ను కు సంబంధించి , ఫీల్డ్ డేటా, GIS డేటా స్కెచ్ ఆధారంగా పూర్తి స్థాయి నివేదికను ఒక వారం లోగా సమర్పించాల్సిందిగా జోనల్ కమిషనర్లు,డిప్యూటీ కమీషనర్ల ను ఆదేశించారు.కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ రవి కిరణ్ డిప్యూటీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ వివిధ శాఖ ఐదీశీఅవఉఅధికారులు తదితరులు పాల్గొన్నారు.
ప్రకాశ్నగర్ IOC బంక్, HPS వద్ద ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్ల పరిశీలించి, మురుగు తొలగింపు కు పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు.

# రాందేవరావ్ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ నర్సుల దినోత్సవాన్ని..




**కూకట్పల్లి (ప్రజబలం) మే 12:** ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా రాందేవరావ్ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనది. నర్సులు అందించే సేవలు దైవీకమైనవి. అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానం. ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుంది. గత 17 సంవత్సరాలుగా ఇంటర్నేషనల్ నర్సింగ్ దినోత్సవాన్ని అత్యంత ఉన్నతంగా, వైభవంగా జరుపుతున్నాము. ఈ కార్యక్రమానికి లక్ష్మీ కమలాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, హార్టికల్చర్ మరియు రేఖ తెరపి గ్రాండ్ మాస్టర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారం. అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతిని, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మోరే గారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్లెడ్జ్ ను రాందేవ్ అసిస్టెంట్ నర్సింగ్ సువరింటెండెంట్ పి.శోభ రాణి అందరితో విజయవంతంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదిని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు ఎస్సై శ్రీకాంత్ గౌడ్.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, (ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రోజు ఉదయం అందాజా 2:30 నిమిషాల సమయంలో బిక్క వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని తెలియడంతో అక్కడికి వెళ్ళగానే ట్రాక్టర్ వద్ద నుండి తిప్పాపూర్ గ్రామానికే చెందిన బెజ్జంకి శ్రీహరి పోలీసులను చూసి అక్కడనుండి పారిపోగా అక్కడ ఉన్న ట్రాక్టర్ ను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగింది. స్వాధీన పరుచుకున్న వాహనం వివరాలు, ఇసుకతో కూడిన ట్రాక్టర్. ప్రస్తుతం శ్రీహరి తప్పించుకున్నాడు. ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే అట్టి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సత్వర చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 12 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన కాసిపాక లక్ష్మి తన పేరు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉందని, తాను ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం రాజీవ్నగర్కు చెందిన బొడ్డు భీమన్న తాను ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టానని,బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం పాతమామిడిపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి సత్తయ్య తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇట్టి భూమిని తన తల్లి పేరిట పట్టా మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.హాజీపూర్ మండలం గుడిపేట, ముల్కల్ల, వేంపల్లి గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తాము గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నామని, ఈ గ్రామాలు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం అయినందున తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన చల్ల రాజు తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూమి నుండి కొంత భాగం గొల్లవాగు కాలువలో పోయిందని,ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం పెద్దపల్లి వార్డుకు చెందిన కుసనపల్లి అన్నపూర్ణ తాను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దరఖాస్తు చేసుకున్నానని, కూలీ పని చేసే తన భర్తకు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నట్లుగా చూపించడం జరిగిందని,ఈ విషయమై తనకు న్యాయం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాలెం భాగ్యలక్ష్మి తమ మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో గతంలో ఉన్న పిల్ల కాలువను కొందరు రైతులు పూడ్చి వేసి భూమి సాగు చేస్తున్నారని,ఉపాధి హామీ పథకం ద్వారా ఈ కాలువను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం వెంకాయిపల్లి గ్రామానికి చెందిన దాగం లక్ష్మి తన మామ పేరిట గ్రామ శివారులో ఉన్న భూమిలో తాము 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి నూతన పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని గద్దెరాగడి ప్రాంతవాసులు తమ కాలనీలో రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని,రోడ్డు నిర్మించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన ఇందూరి పవన్సాయి తనకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాం కూసుమంచి మండల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మే 12 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా కూసుమంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఐనప్పటికీ వాటిని సరిచేసుకుంటూ పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 14మంది లబ్ధిదారులకు సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కుల పంపిణీ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని భవిష్యత్తులోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చారు

# మంత్రి ఆనంకు ఘన స్వాగతం

ఒంగోలు సోమవారం ఒంగోలు లో నిర్వహించనున్న డీఆర్సీ మీటింగ్కు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. అయన ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ మంత్రి హోదాలో జిల్లా పర్యటన చేస్తున్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని జిల్లా శాసన సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సాదరంగా స్వాగతించారు.

# మణికొండలో స్నేహపూర్వక క్రీడలు.

# గోల్డ్మెడలిస్ట్ రాంమోహన రావుకు సన్మానం.





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 మే 2025** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త నిర్ణయంతో అల్కాపుర్ నందు గల జయశంకర్ పార్కు గ్రౌండులో సంస్థ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో సంస్థ ప్రస్తుత అధ్యక్షుడు గోల్డ్మెడలిస్ట్ రాంమోహన రావు, మాజీ అధ్యక్షుడు ఆనంద్ రావుల ఆజమాహిషిలో స్నేహపూర్వక బాల్ బ్యాడ్మింటన్ ఆట జరిగినదని అందులో మణికొండ ఆటగాళ్లు శ్రీనివాస్ రావు, రమేష్, రామిరెడ్డి, మాధవ్ రెడ్డి, శ్రీకృష్ణా, సీతారామరాజు, దేవేందర్ రెడ్డిలు పాల్గొనగా పరిగి తరపున శ్రీశైలం, హరిలాల్, కిష్టయ్య, శంకర్, జె. శ్రీశైలం తది తరులు పాల్గొన్నారని రసవత్తరంగా సాగిన 3 ఆటలలో మొదట మణికొండ వారు తరువాత పరిగి వారు గెలుపొందగా మూడవ మ్యాచ్ మణికొండ వారు కైవసం చేసుకొన్నారనీ తదనంతరం ఈ మధ్య కాలంలో కేరళలో పాన్ ఇండియా మాస్టర్స్ ఆధ్వర్యంలో జరిగిన 4వ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో పాల్గొని నాలుగు బంగారు పతకాలు సాధించిన మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామ్మోహనరావును సంస్థ సభ్యులందరూ అభినందించి సాదరంగా సగౌరవముగా సన్మానం చేయడం జరిగినదని అందె లక్ష్మణ్ రావు తెలియ జేసినాడు.

# కంచే చేనుమేసే మాదిరి జలమండలి అధికారులు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 మే 2025**గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు సోమవారం రోజున నెక్నంపూర్ పరిధి అల్కాపూర్ రోడ్డు 2 మరియు 3 పరిసర ప్రాంత ప్రజలతో మమేకమై వారు ఎదుర్కుంటున్న స్థానిక సమస్యల సేకరణ సందర్భముగా:

కంచే చేను మేస్తే అన్న సామెతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ పనిచేస్తున్నదనీ స్థానికులు అభిప్రాయం తెలియజేస్తూ పలుకుబడి, పరిచయాలు ఉన్న వారికేమో కావాల్సినంత నీరు, లేని వారికి కనీసం తాగడానికి కూడా నీళ్ల కరువు చందంగా ఉన్నదని వాపోయారు.

తాగడానికి కూడా నీళ్లు అందించలేని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బిల్లుల రూపంలో మాత్రం జనాల జేబులకు చిల్లులు వేస్తున్నారు.

గతంలో ఉన్న అధికారుల చేతివాటం కారణంగా కొందరికి మంచినీళ్లు కొందరికి కన్నీళ్లు మిగిల్చారు కావున అల్కాపూర్ టౌన్షిప్ లో ఇచ్చిన ప్రతి లైను మరియు కనెక్షన్ పై సమగ్ర విచారణ జరపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

6 ఫిబ్రవరి 2025 న పరోక్షంగా ప్రారంభింపబడ్డ 2.5 ఎం.ఎల్.డి స్పోర్ట్స్ పార్కులో నిర్మించిన మంచినీటి రిజర్వాయర్, నేటి వరకు అందుబాటులోకి రాకపోవడం అత్యంత సోచనీయం అని మంచినీటి సమస్యకు పరిష్కారం కొరకు 2. 5 ఎం.ఎల్.డి మంచినీటి రిజర్వాయర్ను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలనీ ప్రజలు కోరుతున్నారు.

మంచినీళ్లు సరిగ్గా రావడంలేదని ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన వారిని మర్రిచెట్టు దగ్గర ఉన్న హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్లో ఒక ఆఫీసర్ మున్ముందు ఎలాంటి ఫిర్యాదు చేయమణి వ్రాత పూర్వక బాండ్ రాసి ఇవ్వమని కోరినట్టు తెలిసింది. సేవాభావంతో ఉండవలసిన సంస్థ బెదిరింపు ధోరణితో వ్యవహరించడం పూర్తిస్థాయిలో ఖండిస్తున్నాం.

రోజు విడిచి రోజు తీసుకు వెళ్ళవలసిన చెత్తను వారానికి ఒకసారి మాత్రమే తీసుకు వెళ్లడం జరుగుతున్నది.

రోడ్ నెంబర్ 2 మరియు 3 లో పలు బహుళ అంతస్థ సముదాయాలు వెలసిన కారణంగా వాటికి అనుగుణంగా డ్రైనేజీ లైన్లు వేయవలసిన అవసరం ఉన్నదనీ అభిప్రాయ పడ్డారు.

జలమండలి అధికారులు సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ బాలాజీలు డిమాండ్ చేసినారు.

# ప్రభుత్వ పాఠశాలను బ్రతికించిన ఉపాధ్యాయులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గత కొన్ని సంవత్సరాలుగా జయవరం ప్రాథమిక పాఠశాల మూతపడినందున, ఆ గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల వసతులను అందుబాటులో తెచ్చుటకు గత మూడు రోజుల నుండి రాజా నగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లింగంపల్లి రాజు, వకుల, కలిసి జయవరం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు. సోమవారం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి అట్టి సమావేశానికి వేములవాడ మండల విద్యాధికారి కిషన్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యొక్క మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు మెరుగైనందున, ప్రైవేట్ పాఠశాలకు మించి గుణాత్మక విద్యను అందివ్వడం జరుగుతుందని, పూర్తిగా ఇంగ్లీష్ మీడియం బోధన, సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేయడం జరుగుతుంది కాబట్టి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

ఇట్టి విషయాలను ఆలోచించిన తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రాథమిక పాఠశాల రాజా నగర్ లోకి చేర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రానున్న రోజులలో అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తాం... మంత్రి సీతక్క

**ప్రజాబలం ప్రతినిధితేదీ. 12-5-2025.ములుగు జిల్లా.** మంగపేట మండలంలోని మల్లూరు గుట్టలో కొలువుదీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద రానున్న రోజులలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

సోమవారం మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





ఈ సందర్భంగా పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

అనంతరం సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మహేందర్ జి, మంగపేట మండలం ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, ఆలయ పూజారులు ఉన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ మండల సమతా సంఘం కమిటీ ఏర్పాటు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( మే 12 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గ్ మండలం బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం కమిటీ వేయడం జరిగింది, సమత సంఘం మండల అధ్యక్షులుగా ఇటిక్యాల క్రాంతి, ఉపాధ్యక్షులుగా తార్లపల్లి రాజకుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్ర రవి, కోశాధికారి పాపయ్య, సహాయ కార్యదర్శి బండ ప్రశాంత్, సోషల్ మీడియా ఇన్చార్జులు కోదండమ్, సిద్దు, బసన్న గారి రేవంత్, జిల్లా అధ్యక్షులు మాస్అన్నగారి గారి నాగరాజు, ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇటిక్యాల క్రాంతి మాట్లాడుతూ ఈ సంఘం నా మీద నమ్మకంతో, నన్ను ఎన్నుకోవడం పట్ల, చాలా సంతోషంగా ఉంది ఈ సంఘం ముందుకు సాగడానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని, చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నిష్పక్షపాతంగా పనిచేస్తానని తెలియజేయడం జరిగింది....




# అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటి, తెలంగాణ కీర్తిని చాటాలి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామం లో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ సన్నిహితులు, స్నేహితులు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడవెల్లి అనిల్ ను ఘనంగా సన్మానించి, అభినందించారు. మే నెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు శ్రీలంకలో జరుగుతున్న రెండవ సౌత్ ఏషియన్ సేస్టోబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి కు చెందిన ఆరుగురు క్రీడాకారులు భారతదేశంనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పురుషుల జట్టులో ఎడవల్లి అనిల్, వేదవ్యాస్, డి. అక్షయ్ కుమార్, సెలెక్ట్ అయినారు వీరికి టెక్నికల్ అఫీషియల్ గా కే. సత్యనారాయణ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు సాధించాలని సన్నిహితులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ బీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా చిలుక ప్రభాకర్, చెక్కపల్లి గ్రామం మాజీ సర్పంచ్ అడ్డికే జైపాల్ రెడ్డి, యూత్ వైస్ ప్రెసిడెంట్ నరేష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ హరి నందన్ రెడ్డి, అశీల శేఖర్, రమణారెడ్డి, దాన వేణు, నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హనుమాజీపేట గ్రామంలో వడదెబ్బతో వ్యక్తి మృతి.

## మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేసవికాలం, మండుటెండలో, ఆదివారం రోజున వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో తీవ్ర ఎండ వేడిమి కారణంగా ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, స్థానికుల సమాచారం మేరకు హనుమాజీపేట గ్రామానికి చెందిన కాశయ్య (60) అనే వ్యక్తి వ్యవసాయ కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే ఆదివారం రోజు, రోజు వారిలాగే బయటకు వెళ్లిన కాశయ్య నక్క వాగు బ్రిడ్జి సమీపములోని ఓ చెట్టు ప్రక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. తక్షణమే 108 వాహనానికి సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని పరీక్షించగా అప్పటికే కాశయ్య మృతి చెందాడని వైద్య సిబ్బంది నిర్ధారించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో పంట పొలాలలో పనులు చేయడం ప్రమాదకరమని, ప్రజలు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ వైద్యులు సూచిస్తున్నారు. శరీరంలో నీరసం, చమట రాకపోవడం, మైకానికి గురి అయ్యే లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# రాజన్నను దర్శించుకున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్, డాక్టర్ బండ ప్రకాష్.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం రోజున తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు.

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కు చెల్లించుకుని, స్వామివారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణమండపంలో అర్చకులు వేదొక్త ఆశీర్వచనం ఇచ్చారు.

రాజన్న ఆలయ ఈవో కే.వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# వేములవాడ మున్సిపల్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి.

## నాగయ్య పల్లె గ్రామానికి చెందిన శంకరయ్యగా గుర్తింపు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన అచ్చ శంకరయ్య (50) అనే వ్యక్తి వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కోనాయపల్లి ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వేములవాడ నుండి నాగయ్య పల్లి కి వెళ్తుండగా, నాగయ్య పల్లె నుండి వేములవాడ వైపు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో అచ్చ శంకరయ్య తలకు బలమైన గాయం కావడంతో అతన్ని వెంటనే వేములవాడ స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అచ్చ శంకరయ్య మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని నాగయ్య పల్లె గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజావాణి లో 107 దరఖాస్తులు



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 107 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందనీ తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, %తీసశీ% వినోద్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

కాగా, భు సమస్యలు, పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, %ఎషశీ%, తదితర శాఖలకు సంబంధించి అర్జీలను స్వీకరించి ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారిచే జారీ చేయనైనది.

# భారీ సంఖ్యలో రుద్రవరం గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరిక.

## బిఆర్ఎస్, బి ఎస్ పి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన నేతలు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్తులు సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు తాడెం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలిపెల్లి స్వామి, ఊరడి రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వీరికి వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్ష నియమన్నారు.

మిడ్ మానేరు నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీ కింద 4696 ఇండ్లు మంజూరు చేపించామని, ఇంకా పెండింగ్ సమస్యలు కూడా అతి త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనులు కూడా శృంగేరి పీఠాధిపతుల సూచన మేరకే వారి అనుమతులతోనే పనులు జరుగుతాయని, ఎవరికి, ఏ సందేహాలు ఉన్నా సూచనలు చేయవచ్చు అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ సమయంలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితం, దీపం పథకం కింద 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్, ప్రతి పేద కుటుంబాల కొరకు ఉచిత సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయల వరకు ఉచితంగా ఆస్పత్రులలో వైద్య సదుపాయం, ఎల్ ఓ సి లు, సీఎం రిలీఫ్ ఫండ్, త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువత కొరకు యువ వికాసం ఇస్తున్నామని తెలిపారు. పార్టీలో చేరిన కొత్తవారు, పాతవారు అందరూ కలిసికట్టుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అందరికీ విజ్ఞప్తి చేశాడు.

# మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి.

## రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు పిలుపు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో పవర్లూమ్ కార్మికుల ఆధ్వర్యంలో మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని, కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, మే 20వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని రంగాల కార్మికులు ఉదయం 10 గంటల వరకు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ సార్వత్రిక సమ్మెకు పెద్ద ఎత్తున జిల్లాలో పనిచేస్తున్నటువంటి కార్మికులందరూ పాల్గొనాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి కోడం రమణ, బోయినపల్లి మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, బోయిన్పల్లి మండల కేంద్రం పవర్ లూమ్ కార్మికులు దూస జనార్ధన్, శ్రీపతి దేవయ్య, శ్రీపతి రవీందర్, తణుకు రామాంజనేయులు, సిరిపురం ఉపేందర్, దూస మల్లేశం, దేవసాని శ్రీనివాస్, వేముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# భారత మరియు పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధ విజయోత్సవ సందర్భంగా కొర్విచెల్మ గ్రామంలో పూజలు





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 12 :** భారత్ మరియు పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధ విజయోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో ప్రజలు అందరూ కలిసి శ్రీ హనుమాన్ మందిరం వద్ద పూజలు నిర్వహించడం జరిగింది.సోమవారం ఈ సందర్భంగా గ్రామంలోని
పాకిస్తాన్ తో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారత సైనికులకు ఎలాంటి హాని కలగకుండా జయం కలగాలని పూజలు నిర్వహించడం జరిగినది,ఈ క్లిష్ట పరిస్థితులలో మనల్ని కంటికి రెప్పలా కాపాడుతున్న మన సైన్యానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలి తెలుపారు, జై శ్రీరామ్ భారత్ మాతాకీ జై అంటూ నిధానాలు చెయ్యటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మల్యాల రమేష్,గోపతి తిరుపతి, చింతల స్వామి,ముత్యాల రమేష్,గొల్ల మల్లయ్య,సింగతి తిరుపతి,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేంద్రర్ వ్యాఖ్యలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందన



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి**:బీజేపీ ఎంపీ ఈటెల రాజేంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

ఈటెల రాజేంద్ర మీరు కమ్యూనిస్టు భావాజాలం ఉండి బీజేపీలోకి వెళ్లారు

బీజేపీలో లెఫ్ట్ వింగ్ నుంచి రైట్ వింగ్‌కు పోవడం వల్ల మీ మెదడు దొబ్బినట్లు ఉంది

బీఆర్ఎస్‌లో పంచాయతీ పెట్టుకుని బీజేపీలోకి వెళ్లి అక్కడ పరిస్థితి అర్థం కాక

ఏదో అధ్యక్ష పదవి ఇస్తారని...రాష్ట్రాన్ని ఎలగబెట్టి సీఎం అవుదామని పిచ్చి ఆలోచన నడవడం లేదు

బీజేపీ సీనియర్ నాయకులు మిమ్మల్ని ముందుకు వెల్లనీయడం లేదు

ఇవన్నీ ఒత్తిల్లు తీసుకొచ్చి సీఎం రేవంత్ రెడ్డిపై వేయడం సరియైనది కాదు

మీ సమస్య అంతా బీజేపీ పార్టీలో ఉంది...అక్కడనే తేల్చుకోలేదు

మీ సమస్య మీ బీజేపీతోనే ఉంది...కాని అది పట్టించుకోవడం లేదు

అధ్యక్షుడివి అవుతావని భావించావు....కాని కాలేకపోతున్నావు

సీఎం రేవంత్ రెడ్డిని తిడితే పదవులు వస్తాయని భ్రమిస్తున్నారు..ఈటెల

మీ అధిష్ఠానం వద్ద మంచి పేరు లేదు...మీ ప్రధాన శత్రువు బీజేపీనే

ఈటెలకు ఏలాంటి ప్రాధాన్యత ఇవ్వొద్దని ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి సూచన వచ్చింది

బీజేపీలో నాయకులతో కేసీఆర్‌తో సంబంధాలు ఉన్నాయన్న చామల ఎలా చెబితే అలా నడుస్తోంది

రైతులు కన్నీళ్లు మంచిది కాదు

## ఈటల రాజేందర్ పై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు

**గోషామహల్ కాంగ్రెస్ నాయకులు**



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి**:గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమీటీ మీడీయా కోఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌నుండి బేగంబజార్ పోలీస్‌స్టేషన్ చేరుకుని బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పై వ్రాతపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు పిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యాకత్‌పురా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రవిరాజు ,శ్రీనివాస్ ,గోషామహల్ నియోజకవర్గం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఖదీర్ ,గోషామహల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రెసిడెంట్ శ్యాం సింగ్ ,దాసరి రాజ్‌కుమార్, కిషన్ సుభాష్ (లడ్డూ) తదితరులు పాల్గోన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భూనీలా సహిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన నాంపల్లిగుట్ట పైన వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ భూనీలా సహిత లక్ష్మీనరసింహస్వామి కల్యాణం ఆదివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు.

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వేములవాడ రాజన్న ఆలయ ఈవో కే. వినోద్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించినారు.

భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాచకొండ రామాచార్యులు- సంధ్యారాణి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించగా, రాజన్న ఆలయ అర్చకులు విజయసిమాచారి, రామకృష్ణ చారి, హర్షవర్ధనాచార్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. కరీంనగర్ పట్టణంలోని సప్తగిరి కాలనీకి చెందిన ( కోదండ రామాలయం ) సజ్జప్ప కళాక్షేత్రం, సజ్జప్ప కూచిపూడి డాన్స్ మ్యూజిక్ అకాడమీ వారి నాట్య ( నృత్యాలు) భక్తులను ఆలరించాయి. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారిని అభినందించి సన్మానించారు.

నాంపల్లి గుట్టపై ఐదు రోజులపాటు జరిగే కళ్యాణ మహోత్సవానికి దాతలుగా తోపుచర్ల శ్రీనాథ్ – స్వాతి దంపతులు, వరంగల్ కు చెందిన వాస్తవ్యులు వ్యవహరించారు. ( ప్రస్తుతం వీరు ఆస్ట్రేలియాలో నివాసం ఉంటున్నారు ).

భక్తుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి జల ప్రసాదం పేరిట రాసమడుగు నర్సింగరావు రాజన్న సిరిసిల్ల జిల్లా



ముస్తాబాద్ వాస్తవ్యులు అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం మెట్ల వరకు టీజీఎస్ఆర్టిసి బస్సుల సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్, అశోక్, ఈ ఈ రాజేష్, డి ఈ మహిపాల్ రెడ్డి, సూపరిండెంట్లు వెంకటరాజు, పూజిత, నాంపల్లి గుట్ట ఆలయ ఇన్చార్జి నరేందర్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకల్లో సుమారు 1500కు పైగా భక్తులు పాల్గొని గా కళ్యాణ అనంతరం భక్తులకు అన్న దాన ప్రసాదాలు స్వీకరించారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కామెంట్స్.

అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

గత కొన్ని సంవత్సరాలుగా స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొంటున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే పనులు, రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి నిర్విఘ్నాలు తలెత్తకుండా ఉండాలని ఆయన కోరుకుంటున్నారు.

నాంపల్లి గుట్టపై కళ్యాణం సందర్భంగా ఏర్పాట్లు చాలా బాగున్నాయి అని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

భక్తుల సౌకర్యార్థం పోలీస్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది చే హెల్త్ క్యాంప్ ఏర్పాటు, అగ్నిమాపక సిబ్బందిచే నాంపల్లిగుట్టపై ఫైర్ ఇంజన్ ఏర్పాటు.

## వరి ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లకు అనుమతినివ్వాలి.

**ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం వహిస్తే, రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తాం.**

**బిజెపి మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎక్కడికక్కడ ధాన్యం నిల్వలు పేరుకుపోయి మిల్లులకు తరలించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇటీవల రహీంఖాన్ పేట గ్రామంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు సమస్య విన్నవించిన నేటి వరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని బిజెపి మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు.

మరో పది రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అవుతుందని, రైతులు వరి నార్లు పోసుకునే సమయం వచ్చినా, యాసంగి పంట ఇంకా కల్లాల్లోనే ఉందని ఆయన అన్నారు. లారీలు సమయానికి లేక, ట్రాక్టర్లలో ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడానికి అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో ఎక్కడికక్కడ ధాన్యం నిల్వలు పేరుకపోయాయి అన్నారు. వర్షం కురిస్తే ధాన్యం మొత్తం తడిసి మొలకెత్తే ప్రమాదం ఉందని అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసుకొని ధాన్యం తరలించడానికి ట్రాక్టర్లకు అనుమతిప్పించాలని, ధాన్యం తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టరేట్ ను మండల రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.

## క్రీడాకారులకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటా

### క్రికెట్ ముగింపు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కే నాగరాజు( నాని)





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే12 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ జోగిపేట ఎన్టీఆర్ స్టేడియంలో గత వారం రోజులుగా మంచి స్నేహపూర్వక వాతావరణం లో,నిర్వాహకులు జోగిపేటలో సూపర్ లీగ్ పోటీలను నిర్వహించారు, ఈ క్రీడా పోటీలు , ఆరు టీంలు పాల్గొన్న ఈ క్రికెట్ సూపర్ లీగ్ పోటీలో విజేతలుగా యునైటెడ్ లెవెన్ మొదటి స్థానం సాధించగా, రెండవ స్థానంలో, పవర్ హిటార్స్ నిలిచారు, ఈ క్రీడలు ఆదివారం ముగింపు కార్యక్రమంలో స్పాన్సర్ మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని ) ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు తన సొంత డబ్బులతో మొదటి బహుమతిగా 30 వేల రూపాయలు, రెండో బహుమతిగా 20వేల రూపాయలు నగదు, బహుమతి ప్రధానం చేశారు, ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు( నాని ) మాట్లాడుతూ పట్టణంలో యువ క్రీడాకారులు వినూత్నంగా ఒరవడిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం వలన చుట్టుపక్కల క్రీడాకారులను ఎంతగానో ఆకర్షించడం జరిగిందని, ఇలాంటి క్రీడలకు ఎల్లప్పుడూ తన వంతుగా సహకారం ఉంటుందని అన్నారు, గెలుపొందిన క్రీడాకారులను నాగరాజు అభినందిస్తూ బహుమతి ప్రధానం చేశారు, క్రీడాకారులు ఎవరు కూడా మేము గెలవలేదు అని నిరుత్సాహపడకుండా ఓటమి గెలుపుకు నాంది అనే సంకల్పంతో, ముందుకు సాగాలి అని అన్నారు, ఈ క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెరుగుతాయి అన్నారు, పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడాకారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి క్రీడాకారులకు, మైదానంలో మౌలిక వసతులు, సామాగ్రి,ఓపెన్ జిమ్, వంటి సదుపాయాల కోసం, మంత్రి దగ్గరకు తీసుకు వెళ్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణంలోని క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు....

## వారం రోజుల క్రితం పోయిన ఆండ్రాయిడ్ మొబైల్ స్వాధీనం చెసుకొని బాధితుడికి ఫోన్ అప్పగించిన ఎస్సై జి సురేష్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 12 :** వారం రోజుల క్రితం పోయిన ఆండ్రాయిడ్ మొబైల్ స్వాధీనం చెసుకొని బాధితుడికి ఫోన్ అప్పగించిన లక్షెట్టిపేట ఎస్సై జి సురేష్ సోమవారం ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...లక్షెట్టిపేట మున్సిపాలిటీ లోని వారం రోజుల క్రితం ఒక యువకుడు తన ఆండ్రాయిడ్ మొబైల్ పోయిందని ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన చాకచక్యంగా వ్యవహరించి సాంకేతిక పరిజ్ఞానంతో అట్టి మొబైల్ ని స్వాధీనం చేసుకొని బాధితుడికి ఫోనును అందచాము.ఎవరైనా గాని తమ మొబైల్ పోడగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్ లోకి వచ్చి ఫిర్యాదు చేస్తా వారి మొబైల్స్ కూడా దొరికే విధంగా చేస్తానని ఎస్సై తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com